సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 22 అక్టోబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 245







6

## మోసానికి నిలువుటద్దం జగన్‌రెడ్డి

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు



7

## ప్రభుత్వాన్ని నడిపేవ్యక్తి నిందితులను కాపాడటం సిగ్గుచేటు

పొలిట్ బ్యూరోసభ్యులు నిమ్మల రామానాయుడు



8

2.30 లక్షల ఉద్యోగాలు, ప్రత్యేకహోదా, జాబ్ క్యాలెండర్,

## మెగా డీఎస్సీ ఏమయ్యాయి?

పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

# అఫిడవిట్‌లోవన్నీ నిజాలే!

### గుట్టు విప్పిన షర్మిల



- సునీతకు న్యాయం జరగాలి
- దర్యాప్తును ఎవరూ అడ్డుకోవడానికి వీల్లేదు
- వివేకా హత్య మా కుటుంబంలో జరిగిన ఘోరం
- బాబాయ్ హంతకుల పేర్లు బయటకురావాలి
- నిందితులకు కఠిన శిక్ష పడాలి: వైఎస్ షర్మిల

5

# అన్నయ్యే అడ్డంకి!

సునీత పిటిషన్‌లో సంచలన విషయాలు

### వివేకా హత్య కేసులో దర్యాప్తునకు అడ్డు

### నిరంతరం నేరస్థులను కాపాడే ప్రయత్నం

అవినాశ్ రెడ్డికి ముఖ్యమంత్రే క్లీన్ చిట్

సీబీఐపై సజ్జల నిరాధార ఆరోపణలు

ఏపీ యంత్రాంగం ఎలా సహకరిస్తుంది?

సీబీఐ అధికారులపైనే తప్పుడు ఫిర్యాదులు

నా భర్తను నిందిస్తూ కావాలనే లేఖ

సాక్షులను ప్రభావితం చేస్తున్నారు

సీఐ శంకరయ్య మాట మార్చేశారు

అప్రూవర్ దస్తగిరి ప్రాణాలకు ముప్పు

11



### రాములోరి భూములపై

# జె-గ్యాంగ్ కన్ను!



- భూములు కావాలంటే... ఆయనే దిగి రావాలంట!
- జె-గ్యాంగ్ కబంధ హస్తాల్లో భద్రాద్రి భూములు
- చిప్పకూడు తింటున్నా బుద్ధిమారని వైసిపి ఎమ్మెల్సీ
- వైసిపిపెద్దల అండతోనే కబ్జా... ప్రశ్నించిన వారిపై దాడులు
- ఎంపిటిసి రామిరెడ్డి నేతృత్వంలో యథేచ్ఛగా కబ్జాపర్వం
- కేంద్రపెద్దల దృష్టికి తీసుకెళ్తామంటున్న విశ్వహిందూపరిషత్

4



# మహాపురుషుడి మైలురాళ్లు




## తెలుగు వెలుగుల మూర్తి నిక్షిప్త కళా ప్రాంగణం

తెలుగువారి వైభవానికి ప్రతీకగా ఉన్న మహోన్నత వ్యక్తుల విగ్రహాలను ట్యాంక్‌బండ్ పై ప్రతిష్టించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## విద్యా కమిటీలు

దేశంలోనే తొలిసారి 1998లో పాఠశాల యాజమాన్య చట్టం ద్వారా విద్య, వసతుల పర్యవేక్షణ కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో 91,858 కమిటీలు నియమించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


ఆడపడుచులకు
స్వతంత్ర ప్రతిపత్తితో
కూడిన సమజీవనం
కలిగించాలన్నదే
తెలుగుదేశం ఆశయం
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : ఇమామ్‌లకు రూ.10 వేలు
120
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
టీడీపీ ఇచ్చిన రూ.5 వేలు తప్ప ఒక్క రూపాయి అదనంగా ఇవ్వలేదు. అదికూడా 6 నెలలకోసారి చెల్లింపు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# రాములోరి భూములపై జె-గ్యాంగ్ కన్ను!

- భూములు కావాలంటే... ఆయనే దిగి రావాలంట!
- జె-గ్యాంగ్ కబంధ హస్తాల్లో భద్రాద్రి భూములు
- చిప్పకూడు తింటున్నా బుద్ధిమారని వైసిపి ఎమ్మెల్సీ
- వైసిపిపెద్దల అండతోనే కబ్జా... ప్రశ్నించిన వారిపై దాడులు
- ఎంపిటిసి రామిరెడ్డి నేతృత్వంలో యథేచ్ఛగా కబ్జాపర్వం
- కేంద్రపెద్దల దృష్టికి తీసుకెళ్తామంటున్న విశ్వహిందూపరిషత్



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

దోపిడీకి కాదేది అనర్హమన్నట్లుగా ఉంది రాష్ట్రంలో జగన్ రెడ్డి నేతృత్వంలోని జె-గ్యాంగ్ వైఖరి. ఇందుకు భగవంతుడి ఆస్తులు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ తెలుగు ప్రజలు భద్రాద్రి రామయ్యను తమ కష్టాలుతీర్చే ఆపద్బాంధవుడిగా, ఇలవేల్పుగా భావిస్తారు. తట్టుకోలేని కష్టమొచ్చినపుడు రామా అంటూ శరణువేడతారు. ఇప్పుడు రాముడికే కష్టమొచ్చింది! భద్రాచలం రామయ్య ఆస్తులపై జె-గ్యాంగ్ కన్నుపడింది. వందల కోట్ల విలువచేసే ఆస్తులను మింగేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. తెలంగాణా శివార్లలో రాష్ట్రవిభజన సమయంలో ఏపిలో కలిసిన ఎటపాక మండలం పురుషోత్తమపట్నంలో దాదాపు 971 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు జె-గ్యాంగ్ ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. డ్రైవర్ హత్యకేసులో చిప్పకూడు తింటున్న ఎమ్మెల్సీ అనంతబాబు బినామీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు దేవుడి పొలాల్లో చొరబడి చదును చేసుకొని కంచేవేసుకుంటూ ఇది తమదే అంటున్నారు. ఎవరైనా అమాయకులు ఇవి భద్రాద్రి రామయ్య భూములు కదా అంటే ఆయనొచ్చి అడిగినపుడు సమాధానం చెబుతాం, మీకేంటి నొప్పి అంటూ ఎదురుదాడికి దిగుతున్నారు.

## రాముడే రావాలంటూ వెటకారం!

జగన్మోహన్‌రెడ్డి ఏలుబడిలో జనానికి ఎలాగూ రక్షణలేదు... జె-గ్యాంగ్ దోపిడీ పర్వానికి భగవంతుడు కూడా మినహాయింపు కాదని భద్రాద్రి రామయ్య భూముల విషయంలో స్పష్టమవుతోంది. జె-గ్యాంగ్ అరాచకాలకు భయపడి అడిగే వారు ఎవరూ లేరు. ఎవరైనా ధైర్యంచేసి భగవంతుడి భూములు కాజేయడం తప్పని అంటే దాడులకు తెగబడుతున్నారు. "శ్రీ రాముడి భూములు కబ్జా చేస్తే మీకేంటి నష్టం..? దేవుడి ఆస్తులు కావాలనుకుంటే రాముడే స్వయంగా వచ్చి అడుగుతాడు.. మధ్యలో మీరెవరు..?" అంటూ రాములవారిని ఎగతాళి చేస్తూ దుర్భాషలాడుతున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక తన భూములను ఆయనే కాపాడుకోవాలంటూ జనం నిస్సహాయత వ్యక్తంచేస్తున్నారు.

## అసలు కథ ఇదీ!

అసలు విషయం ఏమిటంటే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు భద్రాచలం ఉమ్మడిఖమ్మం జిల్లాలో ఉండేది.అయితే 2014లో రాష్ట్రం విడిపోవడంతో ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో కలిశాయి. రాముల వారి మందిరం మాత్రం ఖమ్మం జిల్లాలోని మిగిలింది. కానీ భూములు మాత్రం ఆంధ్ర ప్రాంతానికి వెళ్లాయి. తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలోని జిల్లాలను విభజిస్తూ కొత్త జిల్లాలను ఏర్పాటుచేశాడు. దీంతో భద్రాచలం ఖమ్మం నుంచి విడిపోయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా అవతరించింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి. అందులో తూర్పు గోదావరి జిల్లాను పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాగా విడదీశారు. ప్రస్తుతం భద్రాద్రి శ్రీ రాముల వారి భూములు ఉన్న ప్రాంతం ఎటపాక మండలం, పురుషోత్తమ పట్టణం గ్రామాలు పాడేరు అల్లూరి సీతా రామరాజు జిల్లాలో కలిశాయి. కాబట్టి ఎటపాక మండలంలో 1 నుంచి 101 సర్వే నంబర్లలో దాదాపు 971 ఎకరాల శ్రీరాముడి భూములు ఉన్నాయి.

## ఎంపిటిసి రామిరెడ్డి నేతృత్వంలోనే కబ్జాపర్వం

వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు (తన కార్ డ్రైవర్‌ను చంపిన కేసులో ప్రధాన నిందితుడు. ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. హత్యకేసులో ఆయన పాత్ర బయటపడ్డాక కంటితుడుపుగా వైసిపి నుంచి సస్పెండ్‌చేశారు) అండదండలతో వైఎస్ఆర్సిపికి చెందిన ఎటపాక ఎంపీటీసీ రామిరెడ్డి రాముడి భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నాడు. ఈయన దేవుడి భూముల్లో ఇల్లు నిర్మాణం చేసుకుంటూ ఇతరులను కూడా నిర్మించుకోవాలని ప్రోత్సహిస్తున్నాడు.దేవుడి భూములలో నిర్మాణాలుతగదని ఎవరైనా రాముడి భక్తులుగానీ, అధికారులు గానీ అడిగితే భూములు కావాలనుకుంటే రాముడ్నే వచ్చి అడగమను.మధ్యలోమీరెవరంటూ ఎదురుదాడికి దిగుతున్నాడు.ఎండోమెంట్ అధికారులను దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. రాముడి పేరుతో ఎగతాళిచేస్తూ వెకిలిచేష్టలుచేస్తున్నాడు.ఒకటి లేదా రెండెకరాలైతే ఏదో కాకతాళీయంగా కక్కుర్తిపడ్డారని అనుకోవచ్చు. ఏకంగా 971ఎకరాల వందల కోట్ల విలువైనభూమి. ఇంత మొత్తంలో ఆక్రమణలంటే ఏపిలో ఎవరి హస్తముంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.



## సివిల్ మేటరంటూ కబ్జాదారులకు కొమ్ము

దేశానికి స్వాతంత్రం రాకముందే1867లో పురుషోత్తముడు అనే ఓ రామ భక్తుడు ఆంగ్లేయులు దగ్గర భద్రాద్రి రాముడిపేరిట భూములు కొన్నట్లు రికార్డులు ఉన్నాయి.సాక్షాత్తు శ్రీరామచంద్రుడి పేరు మీదే పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి.

కబ్జా విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇది సివిల్ మేటర్ అంటూ తెలివిగా సమాధానం చెబుతూ కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారు. కోట్లాదిప్రజల సెంటిమెంట్‌తో కూడుకున్న భూములైనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికారులు కూడా కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారు. కంచే చేనుమేసిన చందంగా పట్టపగలే భద్రాద్రి శ్రీరామ? చంద్రుడి ఆస్తులను వైసిపి నేతలు ఆక్రమిస్తున్నారు. రాముల వారి ఆస్తులను పరిరక్షించేందుకు ఉద్యమించాలని విశ్వహిందూ పరిషత్ నిర్ణయించింది. భక్తులు ఒక్కటై తిరగబడితే కబ్జాకోరులు.. దోపిడి దొంగలు తోకముడవక తప్పదని విశ్వహిందూ పరిషత్ హెచ్చరిస్తోంది. అవసరమనుకుంటే ఈ విషయంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని విహెచ్‌పి నిర్ణయించింది. గత 40 నెలలుగా రాష్ట్రంలో పంచభూతాలను అడ్డంగా దోచేసిన జె-గ్యాంగ్ చివరకు దేవుడి భూములను కూడా వదలకపోవడంపై భక్తుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# అఫిడవిట్‌లో చెప్పినవన్నీ నిజాలే!

**సునీతకు న్యాయం జరగాలి ● దర్యాప్తును ఎవరూ అడ్డుకోవడానికి వీల్లేదు ● వివేకా హత్య మా కుటుంబంలో జరిగిన ఘోరం**

**బాబాయ్ హంతకుల పేర్లు బయటకురావాలి ● నిందితులకు కఠిన శిక్ష పడాలి ● వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: కడప ఎంపీ సీటు కోసమే మా బాబాయ్ హత్య జరిగిందన్నది వాస్తవమే. సీబీఐ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు అన్నీ నిజాలే" అంటూ వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆమె ఎబిఎన్‌తో మాట్లాడుతూ... వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆమె స్పందించారు. వివేకానందరెడ్డి హత్య మా కుటుంబంలో జరిగినఘోరం.వివేకా కుమార్తె సునీతకు న్యాయం జరగాలి. మా చిన్నాన్నను అంత ఘోరంగా ఎవరు హత్య చేశారో పేర్లు బయటకి రావాలి.. వాళ్లకి శిక్ష పడాలి. వివేకా హత్య కేసు దర్యాప్తును ఎవరు అడ్డుకోవడానికి వీల్లేదని షర్మిల పేర్కొన్నారు. ఇదిలా ఉండగా వివేకానందరెడ్డి హత్య కేసుని వేరే రాష్ట్రంలో విచారించాలన్న పిటిషన్‌పై బుధవారం సుమారు రెండు గంటలపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించింది. అక్టోబర్ 31న తీర్పును వెల్లడించ నున్నట్లు కోర్టు తెలిపింది. వివేకా హత్య కేసును వేరే రాష్ట్రంలో విచారించేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఆగస్టు 12న వైఎస్ సునీతా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరగాలని ఆమె కోరారు. ఏపీలో కాకుండా తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల్లో విచారణ నిర్వహించాలని ఆమె ఆ పిటిషన్లో కోరారు. తాజాగా విచారణ సంద ర్భంగా హైదరాబాద్ లో అయినా తమకు అభ్యంతరం లేదని సునీత తరపున న్యాయవాది కోర్టుకు వివరిం చారు. కేసును పొరుగు రాష్ట్రానికి బదిలీచేసేందుకు ప్రాథమికంగా అంగీకరించిన సుప్రీం కోర్టు... పూర్తి స్థాయి తీర్పును ఈ నెల 31వ తేదీ వెల్లడిస్తామని తెలిపింది.

# బాబాయిని హత్యచేసినవారిని శిక్షించలేని జగన్‌రెడ్డి సీఎం పదవికి అర్హుడా?

- **సునీత చర్యలతో జగన్ రెడ్డిలో మొదలైన వణుకు**
- **వివేక హత్య తర్వాతే రెండుగా చీలిపోయిన వైఎస్ కుటుంబం**
- **కుటుంబ సభ్యులకు న్యాయం చేయలేని వ్యక్తి రాష్టానికి ఏం న్యాయంచేస్తాడు?**
- **టీడీపీ పీలేరు ఇన్‌ఛార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**



అమరావతి, అక్టోబరు 21(చైతన్యరథం): బాబాయిని హత్యచేసినవారిని శిక్షించలేని జగన్‌రెడ్డి సీఎం పదవికి అర్హుడా అని తెలుగుదేశం పార్టీ పీలేరు ఇన్‌ఛార్జ్ నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... కుటుంబ సభ్యులకు న్యాయం చేయలేని జగన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి అనవసరం. ఆ పదవి నుంచి తనకు తానుగా తప్పుకొని తన గౌరవాన్ని కాపాడుకుంటే మంచిది. ప్రజలు కూడా జగన్ నిజస్వరూపం గ్రహించి, వారి బిడ్డల భవిష్యత్ కోసం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. వివేక హత్య జరిగినప్పుడు జగన్‌రెడ్డి ఏమన్నాడో, సాక్షి మీడియాలో ఏమని దుష్ప్రచారం చేయించారో, ఇప్పుడు అదే కేసు విచారణలో ముఖ్యమంత్రి ఎలా వ్యవహరిస్తున్నాడో ప్రజలంతా నిశితంగా గమనించాలి. ఎన్నికలకు ముందు ఓట్ల కోసం వివేక హత్యని చంద్రబాబుకి ఆపాదించి, ఆయన్ని నేరస్తుడిని చేసిన జగన్, ఈరోజు వై.ఎస్.సునీత చర్యలతో వణికిపోతున్నాడు.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి బతికి ఉన్నంత వరకూ అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిల కుటుంబాలకు ఎలాంటి పదవలు లేవు, ఆఖరికి సర్పంచ్ పదవి కూడా లేదు. పులివెందులలో రాజశేఖర్ రెడ్డి కుటుంబమే పదవులన్నీ అనుభవించేది. రాజశేఖర్ రెడ్డి చనిపోయాకే పరిస్థితి తలకిందులైంది. జగన్‌రెడ్డి భార్య భారతి తల్లికి ఎంపీ అవినాశ్‌రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి సోదరుడు.

రాజశేఖర్‌రెడ్డి బతికున్నంత కాలం వివేకానంద రెడ్డిని బాగా చూసుకున్నాడు. ఆయన్ని మాటపడనిచ్చేవాడు కాదు. ఏదో సందర్భంలో ఒక సారి అసెంబ్లీలో మాట్లాడుతూ, తనకంటే తన తమ్ము డికే ఎక్కువ ఓట్లు వస్తాయని కూడా వై.ఎస్. అన్నారు. వివేకానంద రెడ్డిని ఎమ్మెల్సీగా భాస్కర్‌రెడ్డి ఓడించాకే, ఆ కుటుంబంలో ముసలం మొదలైంది. ఓటమి అనంతరం వివేకానందరెడ్డి నేరుగా మీ సంగతి తేలుస్తా నంటూ భాస్కర్‌రెడ్డి కుబుంబాన్ని హెచ్చరించాడు కూడా! కడప జిల్లా ప్రజలందరికీ ఈ విభేదాల గురించి తెలుసు. జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైతే, భాస్కర్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డి చెప్పింది వినడం మొదలెట్టాడో, అప్పుడే అతని తల్లి చెల్లి కూడా దూరమయ్యారు. విజయమ్మ, షర్మిల, వివేక కుమార్తె సునీత ఎవరికివారయ్యారు. వై.ఎస్. షర్మిల ఇటీవల కాలంలో జగన్‌రెడ్డిపై చేస్తున్న వ్యాఖ్యలు ఆ కోవలోనివే. బాబాయ్‌ని అతని సొంత ఇంట్లో క్రూరంగా చంపిన వ్యక్తి, చెల్లెలికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రా? తల్లి, చెల్లి, సునీత అందరూ జగన్‌రెడ్డిని వ్యతిరేకిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పదవి తనకు అవస రమా అని ఆయనే ఆలోచించుకోవాలి. హ్యాపీగా పదవికి రాజీనామాచేసి, తన కుటుంబానికే న్యాయం చేయలేకపోయానని ప్రజల ముందు ఒప్పుకుంటే అతని గౌరవం నిలబడుతుంది.

## 2019లో చేసిన తప్పును ప్రజలు ఆలోచించాలి

2019లో చేసిన తప్పును ప్రజలందరూ ఆలోచించాలి మన ఇళ్లల్లో కూడా తల్లులు, చెల్లులు, బిడ్డలు ఉంటారు. వారి భవిష్యత్, భద్రత గురించి కూడా అందరం ఆలోచించాలని కోరుతున్నాం. వివేకానందరెడ్డిని చంపింది ఎవరో విజయమ్మ, షర్మిలకు బాగా తెలుసు. సునీత కోర్టుకు వెళ్లే పరిస్థితి ఎవరి ద్వారా వచ్చిందో కూడా తెలుసు.ఇవన్నీ ముఖ్యమంత్రికి నిజంగా సిగ్గుచేటు. ఆయన ఏమి చెప్పి తప్పించుకుంటాడో చూడాలి.

వై.ఎస్.కుటుంబం భార్య బంధువులు, తల్లిదండ్రుల బంధువులుగా చీలిపోయింది. జగన్‌రెడ్డి ఎవరి పక్షాన ఉండి వివేక హత్యకేసుని నీరుగార్చాడో కూడా చూస్తున్నాం. బాబాయ్‌ని చంపినవారిని శిక్షించలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉంటే, అంతకంటే రాష్ట్రానికి అవమానం మరోటి ఉంటుందా? వివేక హత్యకేసు విచారణ వేరేరాష్ట్రానికి బదిలీఅయ్యి, అసలు దోషులు ఎవరో తేలాకైనా జగన్ తన పదవిని వదులుకోక తప్పదు. వైసీపీ నేతలకు, కార్యకర్తలకు సిగ్గు, శరం ఏమీలేవు. అన్నీవదిలేసే అచ్చోసిన ఆంబోతుల్లా బరితెగించి ప్రవర్తిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఓట్ బ్యాంక్, ఆయనకుండే ఫాలోయింగ్ కి తోడు, చంద్రబాబు రాజకీయ అనుభవం రాష్ట్రానికి మేలుచేస్తాయనే నమ్మకం ప్రజలకు ఉందని కిషోర్ కుమార్ చెప్పారు.

# మోసానికి నిలువుటద్దం జగన్‌రెడ్డి

- ఎంతటి మోసగాడో సునీతారెడ్డి అఫిడవిట్టే సాక్ష్యం
- జగన్ నోట సోషలిజమా.. సిగ్గుసిగ్గు
- వైసీపీ నేతల బూతులు చెవులకింపా? ఇతరుల తిట్లకు సుద్దులా?
- మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి, అక్టోబరు 21(చైతన్యరథం): మోసానికి నిలువుటద్దం జగన్‌రెడ్డి అని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. అవనిగడ్డలో సీఎం జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫాక్షనిస్టు నోట సోషలిజం సూక్తులు రావడం సిగ్గి సిగ్గు అన్నారు. ఇడుపులపాయలో వేల ఎకరాల అసైన్డ్ భూముల కబ్జాచేయడమేనా జగన్‌రెడ్డి పాటించే సోషలిజం అని ప్రశ్నించారు. నగరానికో ప్యాలెస్‌ల (బెంగళూరు ఎలహంక, హైదరాబాద్ లోటస్ పాండ్, పులివెందుల, తాడేపల్లి) నిర్మాణమే సోషలిజమా అని అడిగారు. అంతరించిపోయిన ఫ్యాక్షనిజాన్ని మళ్లీ రాష్ట్రంలో విస్తరింపజేస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్న జగన్‌రెడ్డి సోషలిజం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.

## శాశ్వత అధ్యక్షుడిగా ప్రకటించుకున్న జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటమా?

పార్టీకి శాశ్వత అధ్యక్షుడిగా ప్రకటించుకున్న జగన్‌రెడ్డి ఎంతటి ప్రజాస్వామ్యవాదో ప్రపంచమంతా తెలుసన్నారు. సెక్రటేరియట్‌కు వెళ్లడానికే ముఖం చెల్లని వ్యక్తి ప్రజాస్వామ్యవాది అనిచెప్పుకోవడాన్ని మించిన కామెడీ మరోటి లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్‌రెడ్డి సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్ అనేలా వ్యవహరించే పప్పెట్ మంత్రులు, అద్దె మైకు ఎమ్మెల్యేలే ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.



జగన్‌రెడ్డిలో మచ్చుకైనా ప్రజా స్వామ్య లక్షణాలున్నాయా అనిఅడిగారు. విలువల గురించి జగన్‌రెడ్డిలాంటి వారు మాట్లాడడానికి మించిన బూతు మరోటి లేదన్నారు. చెల్లెళ్లను రోడ్లపాలు చేయడమే విలువలా అని ప్రశ్నించారు. కన్న తల్లిని పార్టీ నుండి, ఇంటి నుండి, చివరికి రాష్ట్రం నుండి గెంటేయడమే జగన్‌రెడ్డి పాటించే విలువలా అని అడిగారు. సొంత బాబాయి హంతకులకు కొమ్ము కాయడమే ఆయన పాటించే విలువలని విమర్శించారు. మోసం, దగా, దౌర్జన్యాలు, హత్యలతో నిండా మునిగిన జగన్‌రెడ్డి మోసాల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నవరత్నాల పేరుతో నిరుపేదలను మోసం చేసింది నువ్వు కాదా? రెండో ఏడాదే అమ్మ వడిని ఎగ్గొట్టిన మోసగాడెవరు? మూడేళ్లలో రైతులకు రూ.30 వేల కోట్లు ఎగ్గొట్టిన మోస చరిత్ర ఎవరిది? నిరుద్యోగులకు రూ.2వేల భృతిని ఎగ్గొట్టిన మోసగా డెవరు? టీచర్లకు సీపీఎస్ హామీపై మోసం చేసిందె వరు? అన్నాక్యాంటీన్లు మూసివేత మోసం కాదా? అమ్మఒడి పేరుతో ఇచ్చి నాన్నబుడ్డితో లాక్కోవడం మోసం కాదా? దశలవారీ నిషేధమని చెప్పి వీధివీధి నా బెల్టుషాపులు, కల్తీ మద్యం మోసం కాదా? అని జగన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు.

## జగన్ ఎంతటి మోసగాడో సునీతారెడ్డి అఫిడవిట్టే సాక్ష్యం

జగన్‌రెడ్డి ఎంతటి మోసగాడో సీబీఐకి సొంత చెల్లెలు సునీతారెడ్డి అఫిడవిట్టే సాక్ష్యమన్నారు. తెలంగాణలో రోడ్డునపడ్డ మరో చెల్లి రుజువని గుర్తు చేశారు. పార్టీ శాశ్వత అధ్యక్షురాలి పదవి నుంచి తల్లినే తొలగించిన మోసం నీదని మండిపడ్డారు. తండ్రి వెంట ఉన్న వారే నీ వెంటలేరంటే నువ్వెంత మోస గాడివో ప్రజలకు ఇంకా చెప్పాలా అని అడిగారు. బూతుల గురించి జగన్‌రెడ్డి మాట్లాడ డాన్ని మించిన హాస్యం మరొకటి ఉండదన్నారు.

వైసీపీ నేతలు తిట్టే బూతులన్నీ నీ ట్రెనింగ్ కాదా అని అడిగారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో బూతులు తిట్టించడం ప్రారంభించి నది మీరు కాదా? నీవాళ్లు బూతులు మాట్లాడొచ్చు, ఎదుటి వాళ్లు తిడితే నొప్పేసిందా? చంద్రబాబును చెప్పుతో కొట్టమని, నడిరోడ్డుపై ఉరి తీయమని, కాల్చి చంపే యమని, బంగాళాఖాతంలో పడేయాలని అన్నపుడు ఈ సుద్దులు ఏమయ్యాయి? కడుపు మండి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులా అన్న నీవే అధికారంలోకి వచ్చాక సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం సిగ్గనిపించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా నీ వాళ్లు బూతులు తిడుతుంటే, అసలు రాజకీయాలతో సంబంధం లేని మహిళలపై నిందలేస్తే నవ్వుకుంటూ వికటాట్టహాస్ చేసింది నువ్వు కాదా? అని ప్రశ్నించారు. ఏపీ రాజకీయాలను బూతులమయం చేసిందే నువ్వు, నీవాళ్లని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ అభివృద్ధితో రాజకీయంచేస్తే, జగన్‌రెడ్డి బూతులతో బూతు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి జగన్‌రెడ్డి తగిన మూల్యంచెల్లించక తప్పదన్నారు. నూరుగొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకొరిగినట్లు రాబోయే ఎన్నికల్లో నువ్వు,నీపార్టీ మట్టికొట్టుకుపోకతప్పదని యనమలరామకృష్ణుడు హెచ్చరించారు.

# రాజధాని భూములు దిగమింగేందుకే సీఆర్‌డీఏ చట్టంలో మార్పులు

- ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధిచెబుతారు
- శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు

అమరావతి, అక్టోబరు 21(చైతన్యరథం): రాజధాని నిర్మాణానికి సేకరించిన భూములను దిగమింగేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. రాజధాని భూముల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడాన్ని న్యాయస్థానాలు సైతం తప్పుపట్టినా దొడ్డిదారిలో ఆర్డినెన్స్ తెచ్చుకోవడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఆర్‌డీఏ, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ చట్టాలకు ఇష్టానుసారంగా సవరణలు చేస్తూ రాజధాని నిర్మాణ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో అమరావతిలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా ఆ భూముల్ని



కాజేసేందుకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్‌లో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. న్యాయస్థానాల పరిధిలో ఉన్న అంశాలపై ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనాల కోసం చేయాల్సిన చట్టాలను వైసీపీ నేతల భూదాహాన్ని తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. సీఆర్‌డీఏ చట్టం 2014 సెక్షన్ 41(1) చేసిన సవరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వం 500 ఎకరాలను ఇళ్ల పట్టాలకు కేటాయిస్తూ జారీ చేసిన జీవోలను కొట్టేసినా, ప్రభుత్వ తీరును తప్పు పట్టినా ఎటువంటి మార్పు లేకుండా ఒంటెద్దు పోకడలకు పోతోందన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు ఇచ్చిన భూములకు సంరక్షకుడిగా ఉండే సీఆర్‌డీఏను ఒకవైపు నిర్వీర్యం చేస్తూ, మరోవైపు వైసీపీ భూబకాసురులకు దోచిపెట్టేందుకు సవరణలు చేస్తుండటం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇకనైనా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని హితవుపలికారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ఏలూరి సాంబశివరావు హెచ్చరించారు.

# ప్రభుత్వాన్ని నడిపేవ్యక్తి నిందితులను కాపాడటం సిగ్గుచేటు

- వివేక హత్యతో అవినాష్, శివశంకరరెడ్డిలకు సంబంధంలేదన్నారు
- సీబీఐ ఛార్జ్ షీట్‌పై జగన్‌రెడ్డి, సజ్జల ఏం సమాధానం చెబుతారు?
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు



అమరావతి, అక్టోబరు 21(చైతన్యరథం): వైఎస్ వివేకానందరెడ్డిని హత్యచేసిన వారిని కాపాడటానికి ముఖ్యమంత్రే ప్రయత్నిస్తున్నాడని,దర్యాప్తు సంస్థ సీబీఐ అభిప్రాయపడ్డాక కూడా జగన్‌రెడ్డి ఆ పదవిలో కొనసాగడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వివేక హత్యకేసులోని నిందితులకు కొమ్ముకాస్తూ, దర్యాప్తుని ప్రభావితంచేసేలా, రాష్ట్రంలోని వ్యవస్థలను నాశనం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని సాక్షాత్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అత్యున్నత న్యాయ స్థానం చేసిన తీవ్రమైన వ్యాఖ్యలపై జగన్ రెడ్డికి సిగ్గులేకపోవడం, కించిత్ కూడా చలనం లేకపోవడం బాధాకరం. వివేక హత్యకేసు విచారణను వేరేరాష్ట్రానికి బదిలీచేస్తామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం ముఖ్యమంత్రికి ముమ్మాటికీ అవమానమే.

కడప ఎంపీ సీటు విషయంలోనే వివేకానందరెడ్డితో జగన్మోహన్‌రెడ్డికి అభిప్రాయబేధాలు తలెత్తాయి. ఎంపీ సీటు అవినాష్‌రెడ్డికి ఇవ్వాలన్న ఆలోచనతోనే వివేకానందరెడ్డిని కర్కశంగా హత్యచేయించారు. రాజశేఖర్‌రెడ్డి సొంత తమ్ముడు, జగన్‌రెడ్డి బాబాయ్‌నే దారుణంగా హతమార్చిన వారి ఏలుబడిలో ప్రజలకు రక్షణ ఉంటుందా? వివేక హత్యకేసులో అవినాశ్ రెడ్డే ప్రధాన పాత్ర పోషించాడని సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొనడంపై జగన్ రెడ్డి సమాధానం చెప్పాల్సిందే.

అవినాశ్‌రెడ్డి తన తమ్ముడని, వివేకానందరెడ్డి తన సొంత చిన్నాన్న అని, అలాంటి వ్యక్తిని తాము ఎందుకు చంపుకుంటామని జగన్‌రెడ్డి గతంలో అసెంబ్లీలో చిలుక పలుకులు పలికాడు. హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న అవినాశ్‌రెడ్డిని రక్షించడానికే జగన్ రెడ్డి ఆనాడు అలా మాట్లాడాడు. అవినాశ్ రెడ్డి ప్రమేయాన్ని సీబీఐ స్పష్టం చేశాక ఇప్పుడేం చెబుతాడని జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నాం. అసెంబ్లీ సాక్షిగా ప్రజల్ని తప్పుదోవపట్టించి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా తన ముఖ్యమంత్రిత్వాన్ని ఉపయోగించిన జగన్‌రెడ్డి తక్షణమే తనపదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

వివేక హత్యకేసులో అవినాశ్‌రెడ్డి, శివశంకర్ రెడ్డిల ప్రమేయంలేదని ప్రభుత్వసలహాదారు సజ్జల కూడా వెనకేసుకొచ్చాడు. సీబీఐ ఛార్జ్‌షీట్‌లో అవినాశ్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డిల పేర్లు ఉన్నాక సజ్జల ఏమని సమర్థిస్తాడని ప్రశ్నిస్తున్నాం. అవినాశ్‌రెడ్డి పాత్రలేకుంటే, శివశంకర్ రెడ్డిని పులివెందుల కోర్టులో కలిసి, సీబీఐ అధికారుల్ని బెదిరించి మరీ అరగంట సేపు ఏకాంతంగా ఎందుకు మాట్లాడాడు? వివేకాహత్య కేసులోని ప్రధాన సాక్షులకు భద్రత కల్పించలేని జగన్‌రెడ్డి, ప్రతిపక్షం గొంతు నొక్కడానికి మాత్రం పోలీస్ వ్యవస్థను వాడుకుంటున్నాడు.

## సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ఏపీలో శాంతిభద్రతల దుస్థితికి దర్పణం

దస్తగిరి సహా వివేక హత్యకేసులో ప్రధాన సాక్షులుగా ఉన్నవారికి రాష్ట్రంలో భద్రతలేదని కూడా సుప్రీం వ్యాఖ్యానించడం ఏపీలోని శాంతిభద్రతల దుస్థితికి దర్పణం పడుతోంది. ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టి, వారిని వేధించడానికి పోలీస్ వ్యవస్థను వాడుకుంటున్న జగన్‌రెడ్డి, సొంత బాబాయ్ హత్యకేసులోని సాక్షులకు మాత్రం భద్రత కల్పించలేక పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. అప్రూవర్ దస్తగిరి కదలికల వివరాలన్నీ శివశంకర్‌రెడ్డి ఫోన్‌లో ఉండటం ఎలా సాధ్యమైంది? జగన్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డి ఈ హత్యకేసుని ఎంతగా ప్రభావితం చేస్తున్నారో చెప్పడానికి దస్తగిరి విషయంలో జరిగిన ఘటనలే నిదర్శనం. వివేక హత్య జరిగినప్పుడు ఘటనాస్థలానికి వెళ్లిన సీఐ.శంకరయ్య, అక్కడ సాక్ష్యాలు తారుమారు చేయడానికి ప్రయత్నించాడన్న అభియోగాలతో సస్పెండ్ చేశారు. కానీ జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, అతనితో సంప్రదింపులు జరిపి, అతనికి మరలా పోస్టింగ్ ఇచ్చి, ప్రమోషన్తో సత్కరించారు. జగన్‌రెడ్డి, అవినాశ్ రెడ్డిల అండ, ఆర్థిక బలంతోనే హత్యకేసులోని ముద్దాయిలకు ఖరీదైన న్యాయ సహాయం లభిస్తోంది.

## విచారణలో జాప్యానికి రాష్ట ప్రభుత్వమే కారణం

సీబీఐ విచారణలో జాప్యంజరగడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి అసమర్థత, చేతగానితనం బట్టబయలయ్యాయి. హత్యకేసులో నిందితులుగా ఉన్నవారు కపిల్ సిబాల్ లాంటి నిష్ణాతులైన ఖరీదైన న్యాయవాదులను నియమించు కోగలరా? ముద్దాయిలైన శివశంకర్‌రెడ్డి, గజ్జల ఉమాశంకర్‌రెడ్డిలు సాధారణ ఉద్యోగులు మాత్రమే, అలాంటివారు దేశంలోనే పేరుమోసిన న్యాయవాదుల్ని తమ తరుపున వాదించడానికి నియమించుకోగలరా? జగన్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డి అండ, ఆర్థికబలంతోనే వారికి అత్యంతఖరీదైన న్యాయసహాయం లభిస్తోంది. హత్యకేసులో తన బంధువులు, తనకు కావాల్సిన వారు ఉన్నారు కాబట్టే, జగన్‌రెడ్డి సీబీఐ విచారణ కోరుతూ వేసిన పిటిషన్‌ను కోర్టు నుంచి వెనక్కు తీసుకున్నాడు. విచారణ సంస్థ సీబీఐపై బెదిరింపులకు పాల్పడి, సదరు విభాగం అధికారులపై తప్పుడు కేసులు పెట్టడం ఈ రాష్ట్రంలోనే చూస్తు న్నాం. సీబీఐని అడ్డుకుంటూ, కేసు విచారణను కాలయాపన చేస్తే, తరువాత నిదానంగా హత్యకేసులోని నిందితులను కూడా అడ్డుతొలగించుకోవచ్చని ముఖ్యమంత్రి భావించినట్లున్నాడు.

గొడ్డలిపోటుని గుండెపోటుగా మార్చి అబద్ధాలు చెప్పడానికి ప్రయత్నించింది మొదలు,వివేక హత్యకేసులో మోకాలడ్డి,అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడిన జగన్‌రెడ్డి,ఆయన ప్రభుత్వతీరుని సీబీఐ ఛార్జ్షీ ట్‌లోని అంశాలు ఎండగట్టాయనే చెప్పాలి. ఏపీలో ఈకేసు విచారణ సజావుగా జరగదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఏ రాష్ట్రానికివిచారణ బదిలీ చేస్తారన్నది న్యాయస్థానం, సీబీఐ, సునీతలతో మాట్లాడాక స్పష్టంచేస్తుందని రామానాయుడు తెలిపారు.

# చంద్రబాబుతో జడ శ్రవణ్‌కుమార్ భేటీ



అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 21: టీడీపీ అధినేత చంద్రబాబుతో ప్రముఖ హైకోర్టు న్యాయవాది జడ శ్రవణ్కుమార్ శుక్రవారం భేటీ అయ్యారు. ఏపీ రాజకీయాల్లో ఇదొక శుభపరిణామమని చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ కలిసి రావాలన్న చంద్రబాబు పిలుపు మేరకు ఆయనను కలిశానని శ్రవణ్ పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అప్రజా స్వామి కంగా వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాలతో కలిసి జగన్‌పాలనపై పోరాడ తామన్నారు. జగన్ ప్రభుత్వ అవినీతి, అరాచకాలపై న్యాయవాదిగా కోర్టులో పోరాడతా. జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడిగా క్షేత్రస్థాయిలో బయట పోరాడతానని జడ శ్రవణ్కుమార్ తెలిపారు.

# 2.30 లక్షల ఉద్యోగాలు, ప్రత్యేకహోదా,
# జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఏమయ్యాయి?

- కేసుల భయంతో ఢిల్లీ పెద్దలకు ఊడిగం చేస్తున్న జగన్‌రెడ్డి
- చెల్లికి న్యాయం చేయని వాడు, రాష్ట్రంలోని యువతకు చేస్తాడా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



అమరావతి, అక్టోబరు 21(చైతన్యరథం): రాష్ట్రంలో 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రత్యేక హోదా, ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ... ఇవన్నీ ఏమయ్యాయని జగన్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... తనపై ఉన్నసీబీఐ, ఈడీ కేసులు, వివేక హత్య కేసు తన మెడకు చుట్టుకోకుండా చూసుకుంటున్న జగన్‌రెడ్డి తన విముక్తి కోసం రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా ఢిల్లీ పెద్దలకు తాకట్టుపెట్టాడు. ప్రత్యేక హోదాకు పాతరేసి, యువత, నిరుద్యోగులను నమ్మించి నట్టేట ముంచాడు. ఎన్నికల్లో గెలవడం కోసం జగన్‌రెడ్డి 2019లో కుప్పలు తెప్పలుగా హామీలిచ్చాడు. ఇతర పార్టీల మేనిఫెస్టోల గురించి సొల్లు కబుర్లు చెబుతున్న జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు వైసీపీ మేనిఫెస్టోలోని అంశాలపై స్పందించరేం? పోలీస్‌శాఖలోని ఖాళీల భర్తీతోపాటు వీక్లీఆఫ్‌లు అన్న జగన్, ఒక్క ఉద్యోగ మైనా ఇచ్చాడా? తమది ఆంధ్రప్రదేశ్ అని చెప్పు కోవడానికే రాష్ట్ర యువత సిగ్గుపడుతున్నారంటే, అందుకు కారణం జగన్‌రెడ్డి చేతగానిపాలనే. ఉన్నత విద్య పూర్తి చేసుకున్న లక్షలాది మంది యువత తమ చదువుల గురించి చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడేలా జగన్‌రెడ్డి వారిని తలెత్తుకోకుండా చేశాడు. మంచి చదువులు చదివిన తమ బిడ్డలు కళ్ల ముందే ఖాళీగా తిరుగుతుంటే తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. కష్ట పడి చదివిన చదువుకు తగిన ఉద్యోగం రావడం లేద న్న మనోవేదనతో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారంటే అందుకు కారణం జగన్‌రెడ్డి వైఫల్యం కాదా?

## యువతను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

పోలీస్ శాఖలో 25వేల ఖాళీలుంటే, మూడున్నరేళ్ల తర్వాత 6 వేల ఉద్యోగాలు భర్తీ అంటున్నాడు. అవి కూడా అవుతాయో లేదో తెలియదు. జగన్ నిర్వాకంతో, ఇంజనీరింగ్, ఇతర ఉన్నత చదువులు చదివిన వారు భుక్తి కోసం దుకాణాల్లో పనిచేసే దుస్థితికి వచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఏనాడూ యువతను పట్టించుకున్న పాపానపోలేదు. టీడీపీ ప్రభుత్వంలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి, 25 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసి, కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మందికి ఉపాధి కల్పించాము.

టీడీపీ ప్రభుత్వంలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి, 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. పోలీస్ రిక్రూట్ మెంట్ నిర్వహించి, 15,900లు, 4 వేల ఏపీపీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చాం. 5,600 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసింది టీడీపీ ప్రభుత్వమే. కార్పొరేషన్ల ద్వారా కాపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణతో 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. ఈ విధంగా చంద్రబాబు యువతకు, నిరుద్యోగులకు ఏం చేశారో గర్వంగా చెప్పగలం. జగన్ రెడ్డి ఈ మూడున్నరేళ్లలో ఏంచేశాడో సమాధానం చెప్పగలడా? ఒక్క సంవత్సరమైనా జాబ్ క్యాలెండర్ ప్రకటించాడా? ఏటా మెగా డీఎస్సీ నిర్వహించాడా? 25 మంది ఎంపీలుంటే, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెచ్చి, యువతకు ఉపాధికల్పిస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి, ఇప్పుడెందుకు హోదాపై మాట్లాడటంలేదు? 23 మంది ఎంపీలను ఉంచుకొని ఢిల్లీ పెద్దలకు సలాములు కొడుతూ, వారికి ఊడిగంచేయడం తప్ప, ప్రత్యేక హోదా విషయంలో జగన్‌రెడ్డి ఏం పీకాడని ప్రశ్నిస్తున్నాం? తనపై ఉన్న సీబీఐ, ఈడీ కేసులకు భయపడి ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుంటున్నాడు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ కాంట్రాక్టులలో అవకాశమిచ్చి, వారిని ఆర్థికంగా బలవంతుల్ని చేస్తానన్న హామీ ఏమైంది జగన్ రెడ్డి? కొత్తగా కాంట్రాక్ట్ లు ఇవ్వడం కాదు.. ఈ ముఖ్యమంత్రి దెబ్బకు రాష్ట్రంలోని కాంట్రాక్టర్లే బెంబేలెత్తుతున్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన అదానీ డేటాసెంటర్, లులూ గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కియా అనుబంధ పరిశ్రమలను ధనాశతో రాష్ట్రం నుంచి జగన్‌రెడ్డి తరిమేశాడు. ఉమ్మడి రాష్ట్ర ఆవిర్భా వం నుంచి రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తర్వాత ఇంతగా యువతను నమ్మించి మోసం చేసింది జగన్ రెడ్డి ఒక్కడే. పోలీస్ శాఖలోని 25 వేల ఖాళీలను తక్షణమే భర్తీచేయాలి. ఉద్యోగుల సీపీఎస్ హామీని అమలు చేయాలి. యువత, నిరుద్యోగుల జీవితాల్లో వెలు గులు నింపడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని గర్వంగా చెప్పగలం.

## వివేక హంతకులను రక్షిస్తున్న జగన్‌రెడ్డి

రాజకీయ ప్రయోజనాల కోసమే వివేక హంతకులను జగన్ రక్షిస్తున్నాడు. ఈ హత్యకేసులో తన పాత్ర బయటకి రాకుండా చూడాలని వారికి పాదాక్రాంతుడు అయ్యా డు. వివేక హత్యకేసు విచారణను వేరే రాష్ట్రానికి మార్చమని చెల్లి వై.ఎస్.సునీత అడిగిందంటే, జగన్ రెడ్డి ఎంతలా దర్యాప్తును ప్రభావితం చేశాడో అర్థం చేసుకోవచ్చు. నిందితులకు జగన్ రెడ్డే అండగా ఉండి, వారిని కాపాడుతున్నాడని జగన్ సొంత చెల్లి షర్మిల కూడా చెప్పింది. ఈ హత్యకేసులో కీలక ముద్దాయిలైన అవినాశ్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, ఇతరుల్ని జగన్ రెడ్డే కాపాడుతున్నాడన్నది అందరికీ తెలిసిందే. సొంత కుటుంబానికి న్యాయం చేయలేని జగన్ రెడ్డి, రాష్ట్ర యువతను ఉద్ధరిస్తాడా? ముఖ్యమంత్రి దోపిడీ, నేరాలు ఘోరాలు, చేస్తున్న దారుణాలు అన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కోడికత్తితో డ్రామాలాడిన జగన్ బండారాన్ని బయట పెట్టడానికి ఆ ఘటనలో కీలకంగా వ్యవహరించిన శ్రీను తల్లిదండ్రులు కూడా బయటకు వచ్చారు.

## అప్పులు పుట్టని దుస్థితిలో డిసెంబరులోనే అసెంబ్లీ రద్దు చేయొచ్చు

మేలోపే రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది డిసెంబరులోనే అసెంబ్లీని రద్దుచేసే పరిస్థితి కనిపిస్తోంది. శ్రీలంక, లండన్‌లో ప్రభుత్వాలు ఎంత త్వరగా మారిపోయాయో అందరం చూశాం. దేశంలో ఏ రాష్ట్రానికీ లేని అప్పులు ఏపీకే ఉన్నాయంటే అందుకు కారణం జగన్ రెడ్డి దోపిడీనే. మూడున్నరేళ్లలోనే ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడంతోపాటు, రాష్ట్రాన్ని దివాలా తీయించారు.

ప్రభుత్వాన్ని సక్రమంగా నడిపే శక్తి, రాష్ట్రానికి ఆర్థికంగా అండగా నిలిచే సత్తా రెండూ జగన్ రెడ్డికి లేవు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కోవడానికి టీడీపీ సర్వ సన్నద్ధంగా ఉంది. ఎన్నికలసమయంలో టీడీపీ ఎవరితో వెళ్తుంది అనేది స్పష్టం చేస్తాం. వైసీపీ పేలాగా ముసుగులో వ్యవహారాలు టీడీపీ చేయ దు. ఏది చేసినా ప్రజల ముందువారి సమ్మతితోనే చేస్తుంది. జగన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలను పరిశీలిస్తే తనకు, తనపార్టీ వారికి ఏదో కష్టం వచ్చినప్పుడే హస్తిన బాట పట్టారు తప్ప, ప్రత్యేకంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు. ఒకసారి సీబీఐ, ఈడీ కేసుల గురించి చర్చించడానికి, మరో సారి వివేక హత్యకేసు నుంచి తనను తప్పించమని కోరడానికి, ఇంకోసారి ఇంకో పని చక్కబెట్టుకోవడానికే వెళ్లాడని ఉమామహేశ్వరరావు విమర్శించారు.

# సునీల్ కుమార్‌పై ఫిర్యాదుకు సివిసి, డిఓపిటిల స్పందన

## ఫిర్యాదులను నమోదు చేస్తూ గూడపాటికి సమాచారం



అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 21: ఎపి సిఐడి అడిషనల్ డిజి సునీల్‌కుమార్ చట్ట ఉల్లంఘనలపై ప్రముఖ హైకోర్టు న్యాయవాది గూడపాటి లక్ష్మీ నారాయణ రాసిన లేఖలకు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్(సివిసి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ (డిఓపిటి)లు స్పందించారు. సునీల్ కుమార్‌పై చేసిన ఫిర్యాదుకు సివిసి స్పందిస్తూంComplaint అశీ. 208795/2022/vigilance-9గా రిజిస్టర్ చేస్తున్నట్లు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నుంచి గూడ పాటికి మెయిల్ సమాచారం అందింది. అదేవిధంగా డిఓపిడికి పంపిన ఫిర్యాదుపై DOPAT/E/2022/16999గా నమోదు చేసినట్లు సమాచారమిచ్చారు. అడిషనల్ డైరెక్టర్ జనరల్,క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్(సిఐడి) సునీల్‌కుమార్ చట్టాలను అతిక్రమిస్తూ గత కొంత కాలంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షనేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులను నమోదుచేయడం, కస్టోడి యల్ టార్చర్‌కు గురిచేయడంపై గూడపాటి ప్రధానంగా ఫిర్యాదుచేశారు. ఆంధ్రప్రదేశ్లోని సిఐడి పోలీసులను ఉపయోగించడం ద్వారా. అరెస్టులు, కస్టడీకి సంబంధించి రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్న గూడపాటి... ఆంధ్రప్రదేశ్లోని సిఐడి పివి సునీల్‌కుమార్‌తో సహా కళంకిత అధికారులకు ఆయన కేంద్రబిందువు కావడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

సిఐడి చీఫ్ కొందరు పౌరులను ఎంపిక చేసి మరీ వేధిస్తున్నారని, ఆయన తీరుతో సీఐడీ విభాగానికిచెడ్డపేరు వస్తోందనిపేర్కొన్నారు.గతంలో సునీల్ తనను,తనకటుంబాన్ని వ్యక్తిగతంగా వేధిస్తున్నారంటూ పెనుమాక సుబ్బారావు అనే వ్యక్తి కూడా హైకోర్టులో పిటిషన్ వేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తులపై కక్షకట్టి, వేధించి అక్రమ కేసులు పెట్టిస్తున్న సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌పై తగినచర్యలు తీసుకోవాలని లక్ష్మీనారాయణ కేంద్ర సంస్థలకు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సునీల్ కుమార్‌పై చర్యలు తీసుకునేవరకు తమ పోరాటం కొనసాగుతుందని లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు.

# జగన్ పాలన బాగోలేదు!

- సీ-ఓటర్ సర్వేలో తేల్చిన 56.9శాతం మంది
- అత్యధిక అసంతృప్తి ఎదుర్కొంటున్న
- ప్రభుత్వాల్లో ఏపీ సర్కారుది నాలుగో స్థానం
- ప్రజలకు నచ్చని సీఎంలలో అశోక్ గహ్లోత్ టాప్
- ప్రధాని మోదీ పనితీరుపై ప్రజా వ్యతిరేకత తక్కువే

న్యూఢిల్లీ : జగన్ సర్కారుపై ఏపీలో 56.9 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. పొరుగునే ఉన్న తెలంగాణలో దాదాపు ఏకంగా 66.8 శాతం మంది కేసీఆర్ సర్కారు పాలనపై అసంతృప్తిగా ఉన్నారు. ప్రజాగ్రహాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్న టాప్-5 ప్రభుత్వాల జాబితాలో తెలంగాణ ఒకటో స్థానంలో ఉండగా.. ఏపీ నాలుగో స్థానంలో ఉంది. హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. 'ఇండో-ఏసియన్ న్యూస్ సర్వీస్ (ఐఏఎన్‌ఎస)' కోసం సీవోటర్ సంస్థ సర్వే చేసి రూపొందించిన 'యాంగర్ ఇండెక్స్'లో ఈ విషయం బయటపడింది. ఇక.. ప్రజల నుంచి అతి తక్కువ కోపాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రుల జాబితాలో ఛత్తీసగఢ్ సీఎం భూపేశ్ బాఘెల్ అగ్రస్థానంలో నిలిచారు. ఈ జాబితాలో కేసీఆర్‌ది చివరి స్థానం. సిటింగ్ ఎమ్మెల్యేలపై తెలంగాణలోకంటే ఏపీలోనే ఎక్కువ ఆగ్రహం వ్యక్తమైంది. ఆంధ్రప్రదేశ్‌లో 28.5% మేర.. తెలంగాణలో 23.5% మేర సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజాగ్రహాన్ని ఎదుర్కొంటున్నారు. సర్వేలోని మరిన్ని వివరాలివి..

దేశంలోనే అత్యధికంగా ప్రజాగ్రహాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి.. రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్ (35.4% వ్యతిరేకత). ఆయన తర్వాతి స్థానాల్లో వరుసగా బస్వరాజ్ బొమ్మై (కర్ణాటక, 33.1 శాతం), నీతీశ్ కుమార్ (బిహార్, 32 శాతం వ్యతిరేకత) ఉన్నారు.

అతి తక్కువ ప్రజాగ్రహాన్ని ఎదుర్కొంటున్న టాప్-5 ముఖ్యమంత్రుల్లో నలుగురు బీజేపీయేతర పార్టీలవారే. వారు.. భూపేశ్‌బాఘెల్ (ఛత్తీస్‌గఢ్-కాంగ్రెస్), అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ-ఆప్), భగవంత్ మాన్ (పంజాబ్-ఆప్), స్టాలిన్ (తమిళనాడు-డీఎంకే), హిమంత బిశ్వశర్మ (అసోం-బీజేపీ).

ఏ రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ప్రజలు అతి తక్కువ ఆగ్రహంతో ఉన్నారంటే.. ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ పాలనపై. కేవలం 28 మంది మాత్రమే ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ పాలనపై కోపంతో ఉన్నారు.

తెలంగాణలో స్థానిక పరిపాలనపై 5.4శాతం అసంతృప్తి ఉంది. ఈ జాబితాలో 8.4శాతం ఆగ్రహాన్ని ఎదుర్కొంటూ ఏపీ నాలుగో స్థానంలో ఉంది.

సర్వేలో పాల్గొన్నవారిలో 46.6 మంది తమ రాష్ట్ర ప్రభుత్వాలపై అసంతృప్తి వ్యక్తం చేయగా.. 34.8 శాతం మంది కేంద్రంపై ఆగ్రహంగా ఉన్నారు.

కేంద్ర పాలనపై అత్యధిక అసంతృప్తి వ్యక్తమైన రాష్ట్రాలు.. పంజాబ్ (48.4), తమిళనాడు (47.7), కేరళ (46.6).

ప్రధాని మోదీ పట్ల తక్కువ అసంతృప్తి వ్యక్తం చేసిన టాప్-3 రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్ (6.7), ఢిల్లీ (8.6), పశ్చిమబెంగాల్ (9.8). మూడూ బీజేపీయేతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలే కావడం విశేషం.



### మహిళల గురించి మాట్లాడే అర్హత

# జె-గ్యాంగ్‌కు ఉందా?

- చెల్లికి న్యాయంచేయని జగన్ మహిళలోకానికి చేస్తారా?
- కల్తీమద్యంతో వందలాది మహిళల తాళిబొట్లు తెంచిందెవరు?
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనూరాధ

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 21: పిన్నమ్మ తాళి తెంచిన జగన్‌రెడ్డి ముఠాకు మహిళల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనూరాధ ప్రశ్నించారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడు దల చేస్తూ జిప్పుతీసి చూపిన ఎంపిని సమర్ధించిన ఉషశ్రీ చరణ్‌కు మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా?నాసిరకం మద్యంపోసి డజన్ల కొలదీ మహిళల మాంగల్యాలు మంటగలిపిన జగన్ రెడ్డి ముఠాకు మహిళల గురించి మాట్లాడే నైతికహక్కు లేదు. మద్యనిషేధం చేస్తామని ఓట్లేయించుకుని మద్యన్ని తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పులు తెచ్చిన మీరు మహిళల గురించి మాట్లాడటమంటే దెయ్యా లు వేదాలు వల్లించడమే. హిందూపురంలో వైసిపి నేత రామకృష్ణారెడ్డిని హత్యచేసి ఆయన భార్య తాళితెంచిన ఎమ్మెల్సీని నిలదీయలేని ఉషశ్రీచరణ్ మహిళల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. అభయహస్తం నిధులు 2100 కోట్లు దారిమళ్లించి మహిళల నోరుకొట్టిన వైకాపా ముఠాకి మహిళల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? మూడున్నరేళ్లుగా పెళ్లికానుకలకు ఎగనామం పెట్టిన వీరికి మహిళల మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది? నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెంచి వంటింటినీ అల్లకల్లోలం చేసిన వైకాపాకు మహిళల గురించి మాట్లాడే అర్హత లేదు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం మహిళలకు సమానహక్కు ఉండగా, ఆ చట్టానికి తూట్లు పొడుస్తూ షర్మిలకు ఆస్తిలో వాటా ఎగ్గొట్టిన జగన్‌రెడ్డికి మహిళల గురించి మాట్లాడే హక్కు ఉందా? చెల్లెలు డాక్టర్ సునీతకే రక్షణ కల్పించలేని జగన్ కు మహిళల రక్షణ గురించి మాట్లాడే హక్కు ఉందా? మహిళలపట్ల జగన్‌రెడ్డి ముఠావి ముసలి కన్నీరు మాత్రమేనని అనూరాధ పేర్కొన్నారు.

# జగన్ రెడ్డి పులా? పిల్లా నానీ?

- తండ్రి హయాంలో లక్షల కోట్లు దోచుకొని జైలు కెళ్లాడు
- ప్రజలకు భయపడి పరదాలు, బారికేడ్ల మాటున దాక్కుంటాడు
- జగన్ రెడ్డిని ప్రజలు కప్పెట్టే రోజు దగ్గర్లోనే ఉంది
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



అమరావతి, అక్టోబరు 21(చైతన్యరథం): జగన్ రెడ్డి పులా? పిల్లా? బూతుల మంత్రి, గుడివాడ గుట్కా నానీ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల కలయికతో గుట్కా నానీకి, అతని పార్టీకి తడిచిపోతోంది. మూడున్నరేళ్లలో రాష్ట్రాన్నిదోచేసి, సంక్షేమాన్ని చంక నాకించిన జగన్‌రెడ్డి పులి అయితే, పరదాలు, బారికేడ్ల మాటున దాక్కొని భయం భయంగా ఎందుకు ఉంటాడు? ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదు. అందువల్లే జనానికి భయపడి పరదాలచాటున దాక్కుంటున్నవాడు పులికాదు పిల్లి. జగన్‌రెడ్డి పులి... సింహమని నువ్వుపెంచితే పెరగలేదు నానీ. అది గుర్తుపెట్టుకో. లోకేశ్ లాంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ఒక్కడైనా మీ పార్టీలో ఉన్నాడా నానీ? మూడున్నరేళ్ల నుంచి రాష్ట్రాన్ని దోచుకుంటున్నది ఎవరు నానీ? రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్షల కోట్లు దోచుకొని, సీబీఐ, ఈడీ కేసులతో జైలుకెళ్లింది మీ జగన్ రెడ్డికాదా? వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మృతి వెనక జగన్ హస్తం ఉందని ఇప్పుడు మీతోనే ఉంటున్న బొత్స, ధర్మాన, కన్నబాబులు అనలేదా బూతుల నానీ?

భారతదేశంలో అత్యంత అవినీతిపరుడైన నాయకుడు జగన్‌రెడ్డి అని ధర్మాన అనలేదా? వైసీపీలో చేరాలంటే చంచల్ గూడ జైలుకు వెళ్లాలని కురసాల కన్నబాబు అనలేదా నానీ? రాజశేఖర్‌రెడ్డిని బట్టలుప్పు దీసి కొట్టాలని జబర్దస్ రోజా తిట్టలేదా? గురివింద గింజలా మీకింద తప్పులు పెట్టుకొని మా చంద్రబాబు, లోకేశ్‌ల గురించి మాట్లాడతావా నానీ?

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిస్తే వైసీపీకి, జగన్‌కు పుట్టగతులుండవు

మద్యం పాలసీ విషయంలో గత ప్రభుత్వాలు కొనసాగించిన విధానాన్నే చంద్రబాబు కొనసాగించారు. జగన్‌రెడ్డి లాగా రంగునీళ్లలో విషం కలిపి అమ్ముతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడలేదు నానీ! జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మైనింగ్ మాఫియా,భూకబ్జాలు, విచ్చలవిడిగా సాగుతున్నాయి. గాలి,నీటిని కూడా వదలకుండా విశాఖపట్నాన్ని దోచుకుంటున్నది మీ పార్టీ వారు కాదా నానీ? ఏ పార్టీ పనికిమాలిందో చెప్పడానికి నువ్వు ఎవరు నానీ?

రాజశేఖర్‌రెడ్డి 2004లో ఎవరితో పొత్తుపెట్టుకున్నాడో చెప్పు. పవన్ కల్యాణ్, చంద్రబాబు కలిస్తే మీకు, మీ పార్టీకి పుట్టగతులుండవని భయపడుతున్నారు. బూతుల గురించి నువ్వా, మీ నాయకుడు మాట్లాడితే ఎలా నానీ? చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్‌రెడ్డి ఏం మాట్లాడాడో ఒక్కసారి చెప్పు నానీ! పవన్ కల్యాణ్ ఊరికే చెప్పుచూపించి వదిలేశాడు. వైసీపీ నేతల్ని చెప్పులతో కొట్టాలి.

సంజనా.. సుకన్యా, అరగంటా అంటూ అమ్మాయిలతో అడ్డంగా బుక్కైన అంబటి రాంబాబు, పవన్ కల్యాణ్ ని అనేంతటివాడా? సిగ్గు, ఎగ్గులేని పనులు, నీతిమాలిన వేషాలతో అడ్డంగా బుక్కైనా సిగ్గు లేకుండా బుకాయిస్తార్రా?ఆంధ్రప్రదేశ్‌ను సర్వనాశనం చేసిన మిమ్మల్ని చెప్పులతో కొట్టకుండా సత్కరించాలా?

## లెజెండరీ లీడర్ చంద్రబాబు ఎక్కడ? జైలు పక్షి జగన్ ఎక్కడ?

దేశరాజకీయాల్లో లెజెండరీ లీడర్ చంద్రబాబు ఎక్కడా? పరదాల చాటున పోలీసుల మాటున దాక్కునే జైలుపక్షి జగన్‌రెడ్డి ఎక్కడా? తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్, చంద్రబాబులు 40 ఏళ్ల పాటు నడిపారు. లోకేశ్ మరో 40 ఏళ్లు నడుపుతారు. మీకేమైనా సందేహాలుంటే వాటిని బయటకు చెప్పి నివృతిచేసుకోండి. లోకేశ్‌తో పెట్టుకుంటే సింహం వేట ఎలా ఉంటుందో అలా ఉంటుందని గుర్తుంచుకోండి. అప్పులతో రాష్ట్రాన్ని నాశనంచేసి, వేల కోట్లు దోచేశారు. రూ.2లక్షల కోట్లకు లెక్కా పత్రం లేదు. అప్పులపై వాస్తవాలు చెబితే మీ బతుకు రోడ్డున పడుతుందని భయపడుతున్నారు. గతంలో ప్రధానిగా ఉన్న పీవీ. నరసింహారావు, ముఖ్యమంత్రిగా ఉన్న కోట్లవిజయభాస్కర్‌రెడ్డిలపై చెప్పులు వేయించింది రాజశేఖర్ రెడ్డి కాదా? పాతబస్తీలో జరిగిన మతకలహాల వెనక వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హస్తం ఉందని చెన్నారెడ్డి చెప్పలేదా? తనస్వార్థం కోసం తెలంగాణ చిచ్చురాజేసింది మీ మహమేత కాదా? పవన్, చంద్రబాబు కలిసినా ఓడిపోతారంటున్న నానీ, వారికలయికపై ఎందుకంతలా ఉలిక్కిపడుతున్నాడు? ఎవరు గెలుస్తారో, ఓడిపోతారో ప్రజలు నిర్ణయిస్తారు నానీ. తాడేపల్లిలో కూర్చొని స్క్రిప్ట్ రాసేవారు కాదు. ఒంటరిగా పోటీ చేయమని చెప్పడానికి నానీ ఎవడు? అది మా ఇష్టం.

23 మంది ఎమ్మెల్యేలను చేర్చుకోవడం తప్పంటున్నా రు. మరి 2009-2014 మధ్యన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలను మీరెందుకు చేర్చుకున్నారో చెప్పండి? మీరు చేస్తే ఒప్పు మేం చేస్తే తప్పా? చేయాల్సిన తప్పులన్నీ చేసి, మాపైన దాడిచేస్తారా? ఎన్నికలకు ముందు అమరావతినే రాజధానిగా ఉంచుతానని చెప్పిన జగన్‌రెడ్డి, ప్రతిపక్షనేతగా అసెంబ్లీలో మాట్లాడుతూ రాజధానికి ఇన్ని వేల ఎకరాలుండాలి, ఇక్క డుండాలని చెప్పలేదా? పాదయాత్ర చేస్తున్న మహిళా రైతులపై అవమానకర రీతిలో పోస్ట్ లు పెడతారా? ఏరా మీకు అక్కచెల్లెళ్లు లేరా? చంద్రబాబు నాయుడు ఆడబిడ్డలకు అన్నగా పసుపుకుంకుమ పంచితే, దాన్ని అడ్డుకుంది జగన్ రెడ్డి కాదా?

## బాబాయ్‌ని చంపిన వ్యక్తికి ముఖ్యమంత్రి కుర్చీలోకూర్చొనే అర్హతలేదు

వివేకానందరెడ్డిని ఎవరు చంపారో చెప్పండి? హత్యకేసును సీబీఐతో విచారణ జరిపించాలన్న జగన్‌రెడ్డి, అధికారంలోకి రాగానే ఎందుకు వద్దన్నాడు? కోర్టులో వేసిన పిటిషన్ ఎందుకు వెనక్కు తీసుకున్నాడు? అప్రూవర్‌గా మారిన దస్తగిరిని చంపేవరకు వచ్చారు. సీబీఐ అధికారుల్ని భయపెట్టే స్థాయికి వచ్చారు. వివేకా కుమార్తె సునీత సుప్రీంకోర్టులో పిల్ వేస్తే, హత్యకేసు విచారణను న్యాయస్థానం వేరే రాష్ట్రానికి బదిలచేయడానికి సిద్ధమైంది. సొంత బాబాయ్‌ని చంపిన జగన్‌రెడ్డికి అసలు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొనే అర్హతా, హక్కుందా? జగన్‌రెడ్డి చెత్త నానీలకు సమాధానం చెప్పడం కాదు, నీకే చెబుతున్నా, ప్రకృతి అనేది ఒకటుందని గుర్తుంచుకో. వివేక హత్యకేసులో ముఖ్యమంత్రి పాత్ర ఏమిటో తేలాలి. అప్పుడే అహంకారంతో విర్రవీగుతున్న వ్యక్తి నిజస్వరూపం ప్రజలకు తెలుస్తుంది. నిండు సభలో చంద్రబాబుని అవమానించిన మీకు, మర్చిపోలేని సమాధానం చెబుతాం. ఎన్నికలు వచ్చిననాడు వైసీపీని, ఆ పార్టీనేతల్ని ప్రజలు సిమెంట్ వేసి మరీ పాతరేయడానికి సిద్ధంగా ఉన్నారు. వైసీపీ స్క్రిప్టులు ఇక పనిచేయవు. మీ సినిమా అయిపోయింది. మీ సినిమా డబ్బాలు థియేటర్లలో బొమ్మపడ కుండానే వెనక్కు వచ్చాయని గుర్తుంచుకో నానీ. సృష్టి ఉన్నంత వరకు తెలుగుదేశంపార్టీ ఉంటుందని ముఖ్యమంత్రి, వైసీపీ నేతలంతా గుర్తుంచుకోండి. ఖబడ్దార్! జాగ్రత్త!

జగన్‌రెడ్డి ప్రభుత్వంలో దగాపడిన రైతు సోదరులు, చంద్రబాబు పర్యటనను భారీస్థాయిలో విజయవంతం చేశారు. అడుగడుగునా టీడీపీ అధినేతకు బ్రహ్మరథం పట్టారు. గురజాలకు 4 గంటలు ఆలస్యంగా వచ్చినా, వర్షం పడుతున్నా వేయికళ్లతో వారి అభిమాన నాయకుడి కోసం వేచిచూశారని యరపతినేని తెలిపారు.

# అమరావతి మహాపాదయాత్రపై పోలీసుల జులుం!

## రైతులను లాగిపడేస్తూ బూతులు తిట్టిన ఖాకీలు • పోలీసుల చర్యతో స్పృహ తప్పిన మహిళా రైతు

### ఆగ్రహంతో రోడ్డుపై బైఠాయించిన రాజధాని రైతులు

అనపర్తి (చైతన్యరథం), అక్టోబర్ 21: అమరావతి రైతుల 40వరోజు మహాపాదయాత్ర తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని రామవరం నుంచి శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. మధ్యాహ్నం భోజన విరామం కోసం పసలపూడిలో ఆగి తిరిగి యాత్ర ప్రారంభం కాగానే పోలీసులు రెచ్చిపోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పసలపూడిలో రైతుల పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్నారంటూ రైతులను నెట్టివేశారు. ఐడీ కార్డులు చూపించాకే ముందుకు సాగాలంటూ పోలీసులు యాత్రను నిలువరించారు. ఈ సందర్భంగా పోలీసులు, జెఎసి నేతలకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకొని కొందరు రైతులకు గాయాలయ్యాయి. ఐకాస నేతలు గద్దే తిరుపతిరావు, శివారెడ్డిపై పోలీసులు చేయిచేసుకున్నారు. పోలీసుల అడ్డగింత సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళా రైతు తలకు గాయమై స్పృహతప్పి పడిపోయారు. మహిళలు, వృద్ధులని కూడా చూడకుండా పోలీసులు అమానీయంగా లాగి పడేశారు. పోలీసుల దౌర్జన్యకాండపై పసలపూడిలో స్వామివారి రథం ముందు రోడ్డుపై బైఠాయించి రైతులు నిరసన తెలిపారు. రాజధాని రైతులకు మద్దతుగా నిరసనలో పసలపూడి వాసులు ఆందోళనలో పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా ముస్లిం మైనారిటీలు కూడా రైతులకు సంఘీభావంగా నిరసనలో పాల్గొన్నారు. అమరావతి రైతులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ పసలపూడిలో పోలీసులు బూటు కాళ్లతో దేవుడి రథం ఎక్కారని అన్నారు. బండి తాళం లాగేసుకునేందుకు యత్నించారని, నిబంధనల పేరుతో ఆచారాలను విస్మరించారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. బూటు కాళ్లతో దేవుడి రథం ఎక్కిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలావుండగా యాత్ర రామచంద్రాపురానికి చేరుకోగానే...స్వాగతం పలికేందుకు వచ్చిన స్థానికులు, మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. రహదారికి ఇరువైపులా మద్దతుదారులను నెట్టివేశారు.





### పోలీసులే దాడిచేయడం సరికాదు: చినరాజప్ప

ప్రశాంతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై పోలీసులు దాడులు చేయడం సరికాదని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. రాజమండ్రిలో పాదయాత్రపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసినప్పుడు పోలీసులు చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతే ఏపీ రాజధాని అని కేంద్రం ప్రకటించింది. రాజధాని మారదని తెలిసినా వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అడ్డంకులు ఎదురైనా అమరావతి రైతుల పాదయాత్ర కొనసాగి తీరుతుందని చినరాజప్ప స్పష్టంచేశారు.

### ఎందుకు భయపడుతున్నారు?: అయ్యన్నపాత్రుడు

అమరావతి రైతుల పాదయాత్రపై జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదని, సీఎం కార్యాలయం నుంచే రైతులపై దాడికి ప్లాన్ చేశారని మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. రాజమండ్రిలో ఎంపీ ఆధ్వర్యంలో రైతులపై దాడి విచారకరం. ఎంపీ స్థాయి వ్యక్తి ఇలా దిగజారి ప్రవర్తించడం అమానుషం. హైకోర్టు ఆదేశాలను డీజీపీ అమలు చేయాల్సిందేనని అన్నారు.



### నేటి పాదయాత్ర సాగేదిలా!

అమరావతి రైతుల మహాపాదయాత్ర 41వరోజైన శనివారం ఉదయం 8.30గంటలకు రామచంద్రపురం నుంచి ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం హసన్నాబాద్ లో భోజన విరామం తీసుకుంటారు. అక్కడనుంచి కాకినాడ రూరల్ విజయరాయుడుపాలెం వరకు 14కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుంది.

## అమరావతి రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

### నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్‌కు హైకోర్టు నోటీసులు

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 21: అమరావతి రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మికి హైకోర్టు నోటీసులు జారీచేసింది. రైతుల యాత్ర తమ నియోజకవర్గానికి వస్తే తొక్కేస్తాం, పాతేస్తాం, కాళ్లు విరగ్గొడతామంటూ చేసిన వ్యాఖ్యలపై హైకోర్టు సీరియస్ అయింది. ఎమ్మెల్యే, చైర్పర్సన్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా...పోలీసులు పట్టించుకోలేదని అమరావతి రైతులు పిటిషన్లో పేర్కొన్నారు. రైతుల తరపున న్యాయవాది లక్ష్మినారాయణ వాదనలు విన్పించారు. ఎమ్మెల్యే, చైర్పర్సన్ అనుచిత వ్యాఖ్యల వీడియో క్లిప్పింగ్లను హైకోర్టుకు సమర్పించారు. రైతుల ఫిర్యాదుపై ఎందుకు స్పందించలేదని పోలీసులని హైకోర్టు ప్రశ్నించింది. రైతుల యాత్ర ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 27కి వాయిదా వేసింది.

## సిఐడి విచారణకు హాజరైన రావిపాటి సాయికృష్ణ

### ఈనెల 23న మరోసారి రావాలని నోటీసులు

మంగళగిరి(చైతన్యరథం), అక్టోబర్ 21: సోషల్ మీడియాలో పోస్టులు ఫార్వార్డ్ చేశారంటూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణపై అభియోగాలు మోపుతూ సిఐడి 41ఎ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం సాయికృష్ణ మంగళగిరిలోని సిఐడి కార్యాలయంలో హాజరయ్యారు. రెండు రోజుల క్రితం సాయికి 41ఏ కింద నోటీసులు ఇచ్చారు. వైఎస్ భారతిపై అనుచిత పోస్టు పెట్టిన కేసులో సాయికృష్ణను సిఐడి నిందితుడిగా చేర్చింది. రావిపాటి సాయితో తమను కూడా డీజీపీ కార్యాలయం వరకు పంపించాలంటూ పోలీసులతో టీడీపీ కార్యకర్తల వాగ్వాదానికి దిగారు. సాయికృష్ణను సీఐడీ అధికారుల దగ్గరకు నేరుగా తీసుకెళ్తారా? ఇంకెక్కడికైనా తీసుకెళ్తారా? అని టీడీపీ కార్యకర్తలు ప్రశ్నించారు. ఏపీ సీఐడీ అధికారులు, పోలీసుల తీరుపై నమ్మకం లేదంటూ ఆందోళన వ్యక్తంచేశారు. ఇదిలావుండగా తొలిరోజు సాయికృష్ణను విచారణ సిఐడి పోలీసులు మళ్లీ ఈనెల 23వతేదీన గుంటూరులోని రీజనల్ కార్యాలయానికి విచారణకు హాజరుకావాలని మరో నోటీసు జారీచేశారు.

### టెక్కలి జనసేన కార్యాలయంలో

## వైసిపి మూకల దాడి!

### అరాచకపాలనకు అద్దంపడుతోందన్న అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం (చైతన్యరథం), అక్టోబర్ 21: టెక్కలిలో జనసేన పార్టీ కార్యాలయంపై వైసీపీ మూకలు శుక్రవారం దాడి చేశాయి. 30 మంది వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా వచ్చి కార్యాలయంపై దాడిచేశారు. ఈ దాడిలో కార్యాలయంలోని ఫర్నీచర్ ధ్వంసమైంది. టెక్కలిలో జనసేన ఆఫీస్పైద దాడి ఘటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. జనసేన ఆఫీస్పైట దాడి చేసిన వైసీపీ నేతలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అరాచక పాలనకు ఈ ఘటన అద్దం పడుతోందన్నారు. దాడులు, విధ్వంసాలే ఎజెండాగా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీకి బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అమరావతి రైతులకు రక్షణగా నిలుస్తాం!

### శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం (చైతన్యరథం), అక్టోబర్ 21: భూములు త్యాగం చేసిన రైతులపై వైసీపీ నేతలు కక్ష కట్టారని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో రైతులకు టీడీపీ రక్షణగా నిలుస్తుందని స్పష్టంచేశారు. అరసవల్లి యాత్ర దిగ్విజయంగా సాగేందుకు సహకరిస్తామని అన్నారు. మాకు గొడవలు, రాజకీయాలు వద్దు.. రాష్ట్రాభివృద్ధే ధ్యేయమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒకే రాజధానితో ముందుకెళ్లాల న్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ నాయకులు రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. మూడున్నరేళ్లలో ఉత్తరాంధ్రలో ఏ అభివృద్ధి సాధించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 3 రాజధానుల పేరుతో వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. ఉత్తరాంధ్ర భూములు మింగడానికే వైసీపీ నాయకులు నాటకమాడుతున్నారని అన్నారు. విజయసాయిరెడ్డి, వారి కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు విశాఖలో పెద్దఎత్తున భూములు కబ్జాచేశారని ఆరోపించారు.

TDP EMPOWERMENT CENTRE

Call Immediately to Enroll in Training

2021, 2022 సం॥లో B.Com, BBA, B.A Economics–Stats, M.Com & MBA (Finance/ Finance & Mktg/ Finance & HR) పూర్తిచేసిన వారికి అద్భుత ఉద్యోగ అవకాశాలు

Salary : 3.5 Lakh - 4 Lakh/Per Annum

అక్టోబర్ 28, 2022న గన్నవరం MNC కంపెనీలో వ్రాత పరీక్ష



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో అభ్యర్థులకు
అక్టోబర్ 22, నుండి Orientation Courseపై శిక్షణ

CADRE WELFARE 2.0

ఆసక్తిగలవారు వారి బయోడేటాను +91 79950 14506, 89506 74837 లకు వాట్సప్ పంపండి

Helpline +91 86453 50888

Email Info@nritdp.Com

Website www.nritdp.Com

జాతీయం
NATIONAL NEWS

# కుప్పకూలిన ఆర్మీ హెలికాప్టర్





## నలుగురి మృతి

ఇటానగర్: అరుణాచల్ ప్రదేశ్‌లోని ఎగువ సియాంగ్ జిల్లాలో ట్యుటింగ్ హెడ్‌క్వార్టర్స్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని మిగ్గింగ్ గ్రామంలో పర్వత ప్రాంతంలో శుక్రవారం ఉదయం భారత సైనిక హెలికాప్టర్ కూలిపోయింది. కూలిన వెంటనే అక్కడ దట్టంగా పొగ వ్యాపించింది. ఇందులో అయిదుగురు ప్రయాణిస్తున్నారు. సహాయక బృందాలు నాలుగు మృతదేహాలను వెలికితీశారు. మరొకరి కోసం గాలిస్తున్నారు. ఆ వ్యక్తి కూడా మరణించి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం అటవీ ప్రాంతమని, అక్కడికి రోడ్డు సదుపాయం లేదని ఎగువ సియాంగ్ ఎస్పీ జుమ్మర్ బసర్ చెప్పారు. అయితే, అక్కడికి సహాయక బృందాలను తరలించినట్లు తెలిపారు. రక్షణ శాఖ వర్గాల సమాచారం ప్రకారం ఉదయం 10.43గంటలకు ఈ హెలికాప్టర్ కూలిపోయింది. కాగా, కేదార్‌నాథ్‌లో కూడా ఇటీవలే యాత్రికులను తీసుకువెళుతున్న ఒక హెలికాప్టర్ కూలి పైలట్ సహా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 5న కూడా అరుణాచల్ ప్రదేశ్‌లోని తవంగ్ ప్రాంతంలో చీతా హెలికాప్టర్ కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనలో ఇండియన్ ఆర్మీ పైలట్ ఒకరు ప్రాణాలు కోల్పోయారు.



## విజయవంతమైన
# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష

బాలాసోర్(ఒడిశా), అక్టోబరు 21: స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన నూతన మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని ప్రైమ్‌ను భారత్ శుక్రవారం ఒడిశా తీరం నుంచి విజయవంతంగా పరీక్షించి నట్లు డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) వర్గాలు తెలిపాయి. ఉదయం 9.45 గంటల ప్రాంతంలో ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపంలోని మొబైల్ లాంచర్ నుంచి ఈ క్షిపణిని పరీక్షించినట్లువారు తెలిపారు. క్షిపణి దాడి పరిధి 1,000 కి.మీ నుంచి 2,000 కి.మీ మధ్య ఉంటుందని అధికారులు తెలిపారు.

పరీక్ష సమయంలో క్షిపణి చాలాదూరం ప్రయాణించినట్లు తెలిపారు. టెస్ట్ లక్ష్యాలను విజయవంతంగా చేరుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అగ్ని ప్రైమ్ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించడం ఇది మూడవసారి. గత ఏడాది డిసెంబరు 18న ఇదే స్థావరం నుంచి చివరిసారిగా క్షిపణి ప్రయోగం నిర్వహించగా, అది కూడా విజయవంతమైంది. ఈ పరీక్ష ద్వారా మిస్సైల్ సిస్టమ్ అక్యురసీ, రిలయబిలిటీ తేలిందని డిఫెన్స్ అధికారులు చెప్పారు. రేడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ ద్వారా సేకరించిన డేటా ఆధారంగా క్షిపణి పనితీరుని అంచనా వేశారు.

## పబ్లిక్ ఇంటరెస్ట్ కాదు, పబ్లిసిటీ ఇంటరెస్ట్
# బీజేపీ నేత పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 21: తాజ్‌మహల్‌కు సంబంధించి బీజేపీ అయోధ్య యూనిట్ మీడియా ఇన్‌చార్జి రజినీష్ సింగ్ దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) సుప్రీం కోర్టు ధర్మాసనం శుక్రవారం త్రోసిపుచ్చుతూ "ఇది పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్‌లా లేదని, పబ్లిసిటీ ఇంటరెస్ట్ లిటిగేషన్‌లా ఉంది" అని వ్యాఖ్యానించింది. తాజ్‌మహల్ చరిత్రకు సంబంధించిన నిజానిజాలపై రజినీష్ సింగ్ విచారణను కోరడంతోపాటు, దాని పరిసరాల్లో 22 గదులను ప్రారంభించడాన్ని ప్రస్తావిస్తూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారణ సందర్భంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యంగ్య వ్యాఖ్యలు చేసింది.



ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని త్రోసిపుచ్చుతూ ఇప్పటికే అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోబోమని జస్టిస్ ఎం ఆర్‌షా, జస్టిస్ ఎం ఎం సుంద్రేష్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. పబ్లిసిటీ ఇంటరెస్ట్‌తో మాత్రమే దాఖలు చేసినట్లుగా ఉన్న ఈ పిటిషన్‌ను త్రోసిపుచ్చడంలో అలహాబాద్ హైకోర్టు తప్పిదమేమీ లేదని సుప్రీంకోర్టు కోర్టు పేర్కొంది. ఆ పిటిషన్‌లో రజినీష్ తన చట్టబద్ధమైన,రాజ్యాంగబద్ధమైన హక్కుకు కలిగిన భంగం ఏమిటో తెలపడంలో విఫలమయ్యారని కోర్టు దానిని తోసిపుచ్చింది.

# సెర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఉత్పత్తి వచ్చే ఏడాది ప్రారంభం

### సీరం ఇన్‌స్టిట్యూట్ సీఈవో పూనావాలా

న్యూఢిల్లీ, అక్టోబరు 21: సెర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి క్వాడ్రివాలెంట్ వ్యాక్సిన్ సెర్వవాక్ ఉత్పత్తిని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌ఇండియా వచ్చే ఏడాది ప్రారంభించనుంది. కొవిడ్ మహమ్మారి కారణంగా ఈ వ్యాక్సిన్ ఉత్పత్తిని మొదలుపెట్టడం ఆలస్యమైందని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా శుక్రవారం మీడియాకు తెలిపారు. సెర్వైకల్ క్యాన్సర్‌కు కారణమయ్యే హ్యూమన్ పాపి లోమా వైరస్ (హెచ్‌పీవీ)ను కట్టడి చేయడంలో ఈ వ్యాక్సిన్ కీలకంగా పనిచేస్తుందని చెప్పారు.

ఈ వ్యాక్సిన్ ఉత్పత్తికి డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) లైసెన్స్ ఇచ్చిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ను విదేశాలకు కూడా ఎగుమతి చేయనున్నట్లు తెలిపారు. 2024లో యూనిసెఫ్‌తో పాటు ఆఫ్రికా దేశాలకు కూడా ఈ వ్యాక్సిన్‌ను ఎగుమతి చేస్తామని చెప్పారు. అక్కడ గత కొన్నేండ్లుగా ఈ వ్యాక్సిన్‌లోటు ఉన్నట్లు తెలిపారు. ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత ప్రతినెల పది లేదా ఇరవై లక్షల డోసులను ప్రభుత్వానికి సరఫరా చేస్తామని చెప్పారు. వ్యాక్సిన్‌ను తక్కువ ధరకే అందిస్తామన్నారు.




# బ్రిటన్ ప్రధానమంత్రి లిజ్ ట్రస్ రాజీనామా

**బెడిసికొట్టిన ఆర్థిక సంస్కరణలు ◆ పదవి చేపట్టిన 45రోజుల్లోనే రాజీనామా**



లండన్: పదవి చేపట్టిన 45రోజుల్లోనే బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ తమ పదవికి రాజీనామా చేశారు. బోరిస్ జాన్సన్ నెం.10 నుండి వైదొలిగినప్పుడు యునైటెడ్ కింగ్‌డమ్‌లో స్థిరత్వం, సమర్థత, దేశాన్ని స్థిరంగా ఉంచగల రాజకీయవేత్త బాధ్యతలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైందని అంతా భావించారు. జాన్సన్ పదవీకాలాన్ని పోల్చి చూస్తే కొద్దిసమయంలోనే ట్రస్ దేశపౌరులకు విసుగు పుట్టించేలా చేశారు. ఆమె ముందుగా మేల్కొని రాజీనామా చేయడం ద్వారా బ్రిటీష్ రాజకీయచరిత్రలో అతిపెద్ద తిరుగు బాటును తప్పించారు.ట్రస్ సెప్టెంబరులో ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్థిక వృద్ధిని సాధించడానికి ఉద్దేశించిన ఒక అసాధారణమైన ఎజెండాను ఆమె ప్రతిపాదించింది. ఆ ప్రయత్నం బెడిసికొట్టడంతో ఆమె తన ప్రణాళికలను తీసు కొంది. ఆమె ప్రతిపాదనలు తక్షణ ఆర్థిక మాం ద్యాన్ని ప్రేరేపించాయి. దాని నుండి ఆమె కోలుకోలేదు. లిజ్ ట్రస్ తన పార్టీ నాయకురాలు పదవికి రాజీనామా చేసిన తర్వాత నెం.10 డౌనింగ్ స్ట్రీట్ వెలుపల ఉన్న లెక్టెర్న్ నుండి వైదొలిగినప్పుడు ఆమె ప్రధానమంత్రిగా నాయకత్వ ప్రచారం ఉన్నంత కాలం మాత్రమే పదవిలో ఉంటానని ఆమె భావించి ఉండవచ్చు.

## ట్రంప్ మాజీ సలహాదారుకు
# 4నెలల జైలు



వాషింగ్టన్: 2021 జనవరి 6 అమెరికా పార్ల మెంటుపై జరిగిన దాడి కేసుకు సంబంధించి విచారణలో సాక్ష్యం చెప్పడానికి నిరాకరించినందుకు డొనాల్డ్ ట్రంప్ మాజీ సహాయకుడు స్టీవ్ బన్నన్‌కు శుక్రవారం న్యాయస్థానం నాలుగునెలల జైలుశిక్ష విధించింది. 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచారం, ట్రంప్ విజయం విజయం వెనుక ఉన్న సూత్రధారులలో ఒకరైన బన్నన్ మాజీ అధ్యక్షుడి మద్దతుదారుల అల్ల ర్లపై సాక్ష్యం చెప్పడానికి, సబ్‌పోనాను ధిక్కరించి నందుకు సంబంధించిన రెండు ఆరోపణలపై దోషిగా తేలింది. ఫెడరల్ కోర్టు ఆయనకు %వి%6,500 జరిమానా కూడా విధించింది. ట్రంప్ వ్యూహకర్త వాషింగ్టన్‌లోని ఫెడరల్ కోర్టును విడిచిపెట్టిన తర్వాత ధిక్కార స్వరం విన్పించింది.

# ట్రంప్ నివాసంలో 11వేల రహస్యపత్రాలు

**ఇరాన్, చైనాలకు సంబంధించినవే అధికం**

వాషింగ్టన్:దఅమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు చెందిన ఫ్లోరిడా హెూమ్‌లో ఇరాన్, చైనాపై రహస్య పత్రాలను కలిగి ఉన్నట్లు సమాచారం వెల్లడైంది. యుఎస్ ఆర్కివ్స్‌లో ఉండాల్సిన డాక్యుమెంట్లు ట్రంప్ నివాసంలో ఉన్నాయని గతంలో ఇన్వెస్టిగేషన్ అధికారులకు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి దాదాపు 11,000 పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆగస్టులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క ఫ్లోరిడా ఇంటి నుండి స్వాధీనం చేసుకున్న పత్రాల్లో ఇరాన్, చైనాపై అత్యంత సున్నితమైన నిఘా ఉంది. ఇది యుఎస్ గూఢచర్య పద్ధతులను బహిర్గతం చేసే ప్రమాదం ఉందని వాషింగ్టన్ పోస్ట్ శుక్రవారం నివేదించింది. జస్టిస్ డిపార్ట్‌మెంట్ ఇన్వెస్టిగేటర్లు తిరిగి పొందిన పత్రాలలో ఒకటి ఇరాన్ క్షిపణి కార్యక్రమాన్ని వివరించేది కాగా, మరొకటి చైనాను లక్ష్యంగా చేసుకున్న అత్యంత సున్నితమైన ఇంటెలిజెన్స్ పనిని వివరించేవని అని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. కేసు గురించి తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ యుఎస్ ఆర్కైవ్‌లలో ఉండాలని ప్రభుత్వం చెబుతున్న వాటిని తిరిగి పొందడానికి ఇన్వెస్టిగేటర్లు జరిపిన దాడిలో దాదాపు 11,000 పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ట్రంప్ జనవరి 2021 లో వైట్ హౌస్ నుండి వెళ్లిపోయేటపుడు అక్రమంగా తనతో తీసుకెళ్లారని పేర్కొంది. వాటిలో 100కి పైగా వర్గీకృత పత్రాలు ఉన్నాయి.



దేశ రక్షణకు సంబంధించిన అత్యంత సున్నితమైన పత్రాలను నిలుపుదల, భాగస్వామ్యం చేయడం గూఢచర్య చట్టాన్ని ట్రంప్ ఉల్లంఘించినట్లే అవుతుందని, జాతీయ భద్రత దృష్ట్యా ఆయన ఇంటిపై దాడిని న్యాయ శాఖ సమర్థించింది. ఫ్లోరిడాలోని తన నివాసం మార్-ఎ-లాగోలో ప్రభుత్వ పత్రాలు ఏవీ లేవని జూన్‌లో అతని న్యాయవాదులు డిపార్ట్‌మెంట్‌కు చెప్పడంతో ఇన్వెస్టిగేటర్లలో అనుమానం మొదలైంధి. అయితే వారు ట్రంప్‌పై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. ట్రంప్ దావా వేసిన తర్వాత ఆ న్యాయస్థానం పత్రాలను సమీక్షించడానికి ఒక స్వతంత్ర స్పెషల్ మాస్టర్ని నియమించింది. ట్రంప్ వ్యక్తిగత, చట్టపరమైన, ఆర్థిక పత్రాలతో పాటు ప్రెస్ క్లిప్పింగ్‌లు తదితర పత్రాలు మాజీ అధ్యక్షుడికి తిరిగి ఇస్తారు. ప్రత్యేక మాస్టర్‌కు గురువారం ఒక ఫైలింగ్‌లో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ న్యాయ శాఖ అధికారిక ప్రభుత్వ రికార్డుల్లో 15 పత్రాలు మాత్రమే ఉన్నాయని, వాటిపైనే ఇరుపక్షాల నడుమ వివాదం ఉన్నట్లు తెలిపారు.

# విచారణ పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరణ

## • సిఐడి పోలీసుల విచారణకు హాజరైన గుంటూరుజిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ



గుంటూరు ( చైతన్యరథం) అక్టోబర్ 21: విచారణ పేరుతో సిఐడి అధికారులు తన వ్యక్తిగత వివరాలు సేకరించారని గుంటూరు జిల్లా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ తెలిపారు. శుక్రవారం గుంటూరులోని సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరైయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన సిఐడి అధికారుల తీరును సాయంత్రం విలేకరులకు వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు తనను అనేక విధాలుగా ప్రశ్నించారని, ఇంట్లో వారి ఫోన్ నెంబర్లు, వారి పేర్లు, వివరాలు చెప్పాలని ఒత్తిడి తీసుకొచ్చారని తెలిపారు. సిఐడి అధికారులపై తన న్యాయవాది రెంటపల్లి రాజేష్ అభ్యతరం వ్యక్తం చేయడంతో ఎవరి ఆదేశాలతో పనిచేస్తున్నావో వారి పేర్లు, వివరాలు ఇవ్వాలని కోరారని, పార్టీ ఆదేశాల మేరకు తాను నడుచుకుంటున్నట్లు అధికారులకు వివరించానని సాయికృష్ణ తెలిపారు. ఈనెల 23వ తేదిన మరోసారి విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారని, తాను ఏ తప్పు చేయలేదని అయినా అధికారులు నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సాయికృష్ణ వాపోయారు. తనకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు డాక్టర్ నిమ్మల శేషయ్య, జిల్లా తెలుగు మహిళా అధ్యక్ష కార్యదర్శులు అన్నాబత్తిని జయలక్ష్మి, షేక్ రిజ్వాన, జిల్లా బి సి సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ,రాష్ట్ర బి సి సెల్ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు దియ్యా రామకృష్ణ ప్రసాద్, షేక్ ఫిరోజ్,శాఖమూరి మారుతీ నవీన్, కార్యదర్శి పొనుగోటి శ్రీనివాస్ ,మీడియా కోఆర్డినేటర్ పులుకూరి వెంకట్రావు, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు,ప్రధాన కార్యదర్శి యనమల ప్రకాష్, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిమెట్ల దయరత్నం,మాజీ తెలుగుయువత అధ్యక్షులు సౌపాటి రత్నం,బాపట్ల జిల్లా తెలుగుయువత అధ్యక్ష కార్యదర్సులు ఉప్పల సాంబశివరావు, కొల్లూరు నాగశ్రీధర్,నరసాపురం పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు మద్దిపాటి ధర్మేంద్ర ,అమరావతి రైతు జె ఏసీ నాయకులూ అతిపట్ల బాలయ్య ,బెల్లంకొండ వీరయ్య,హారిక ,గుంటూరు జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు ,జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్,చాగంటి సత్య హర్ష,అధికార ప్రతినిధులు షేక్ షుకూర్ ,సింగు గోపి,మొహమ్మద్ సీఫ్,ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు నాగిశెట్టి నాగరాజు,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు,కార్యదర్శి ఈదర త్రినాద్,మాచవరపు దాసు,మంగళగిరి నియోజకవర్గ టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు రాయపూడి కిరణ్ ,తెలుగు ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, మంచోడు మని,టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు దొంతా నాగ్ గౌడ్, అధికార ప్రతినిది గుంటి సతీష్, మంగళగిరి తెలుగుయువత నాయకులు షేక్ ఖాశిం,గుంటూరు తూర్పు తెలుగుయువత ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్,నరేష్,రాజేష్, చేబ్రోలు కిరణ్,గుత్తికొండ కిరణ్,ఎస్సి సెల్ నాయకులు పల్లపాటి నవీన్,సిగిరిశెట్టి లీల కృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హంతకులతో కుమ్మక్కైన సీఎం రాజీనామా చేయాలి

## • జివి ఆంజనేయులు డిమాండ్



వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 21: బాబాయిని హత్య చేసిన హంతకులతో కుమ్మక్కైన సీఎం జగన్ రెడ్డి రాజీనామా చేయాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం బాబాయ్ వివేకానందరెడ్డిని,ఎంపీ అవినాష్ రెడ్డి తన అనుచరుడైన శివ శంకర్ రెడ్డి ద్వారా హత్య చేసినట్లు అనుమానిస్తూ సిబిఐ ఛార్జ్ షీట్‌లో స్వయంగా పేర్కొనడం వలన తాడేపల్లిలో ప్రకంపనలు మొదలయ్యాయన్నారు. బాబాయి హత్యకు 50 కోట్లు సుపారీ ఇచ్చే స్తోమత అవినాష్ రెడ్డికి లేదు. సుపారి వెనుక సూత్రధారులను తప్పించేందుకు సీఎం హంతకులతో కుమ్మక్కయ్యాలని విమర్శించారు. వివేకానంద రెడ్డి హత్య జరిగి 43 నెలలు గడుస్తున్న నిందితులను పట్టుకోలేకపోవటం, రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ కి సహకరించకపోవడం, ముద్దాయిలకు ఏపీ పోలీసు వ్యవస్థ అండగా నిలవడం, సిబిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్ జగన్ రెడ్డి వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలు పలు అనుమానాలకు తావునిస్తున్నాయని అన్నారు. వివేక కుమార్తె సునీత సుప్రీంకోర్టులో పిల్ దాఖలలో ఆమె వెల్లబుచ్చిన అనుమానాన్ని నిజమేనని, సాక్షులను ఇబ్బంది పెట్టడం, అప్రూవర్ దస్తగిరి వేటాడడం, అతని తమ్ముడిపై దాడి చేసి కేసులు పెట్టడం నిజమేనని సిబిఐ అభిప్రాయ పడిందని, ఏపీలో కేసు విచారణ జరిగితే సూత్రధారులు బయటపడరని న్యాయస్థానం వ్యాఖ్యానించిందంటే రాష్ట్రంలో ఎటువంటి అరాచక పాలన రాజ్యమేలుతుందో తెలుస్తుందన్నారు. ఎందుకు సీఎం నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాబాయ్ హత్య కేసులో ముద్దాయిలను కాపాడుతున్న అదృశ్య శక్తి జగన్ రెడ్డి అని, సిబిఐ అధికారులను నేరస్తులతో బెదిరించడం అడిషనల్ ఎస్పీ పై కేసులు పెట్టడం చూస్తే సీఎం హంతకులతో కుమ్మక్కయాడని ఆరోపించారు. తన తండ్రిని చంపిన హంతకులకు శిక్ష పడేందుకై ఢిల్లీలో జగన్ రెడ్డి చెల్లెలి సునీత వేదనతో తిరుగుతుందంటే అందుకు కారణం సీఎం అని వ్యాఖ్యానించారు. సంత బాబాయిని హత్య చేయించిన పెద్దమనిషి స్టేజీలపై సూక్తులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. సీఎం సొంత బాబాయి హత్య కేసు ఈ రాష్ట్రంలో న్యాయం జరగదని పరాయి రాష్ట్రానికి బదిలీ చేయాలని చెల్లెలు సునీత రెడ్డి కోర్టును ఆశ్రయించిందంటే రాష్ట్ర సీఎం సిగ్గుపడాలని అన్నారు. కేసులో సాక్షులకు సిబిఐ నేరుగా కేంద్రపలగాలతో రక్షణ కల్పించాలని, లేనిచో వారి ప్రాణాలకు ముక్కు పొంచి ఉందని, దీనిలో సీఎం పాత్ర పై అనుమానాలు ఉన్నాయని కేసు ఇతర రాష్ట్రానికి బదిలీ చేయడం మంచిదని అభిప్రాయపడిందంటే రాష్ట్రంలో అప్రజా స్వమిక రాక్షస పాలన సాగుతుందని అన్నారు.

# పోలీసుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం : దేవినేని ఉమా

విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 21: ప్రాణాలకు తెగించి సంఘ విద్రోహ శక్తులను ఎదురొడ్డి పోరాడుతున్న పోలీసుల త్యాగాలు మరువలేనివని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. పోలీసులు అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో రాష్ట్రంలో పోలీసుల సంక్షేమాన్ని పూర్తిగా ప్రభుత్వం విస్మరించిందన్నారు. భద్రత, హౌసింగ్ ఫండ్ టీడీపీ హయాంలో మంజూరు చేసిందన్నారు. ఆ నిధులను ఈ ప్రభుత్వం పక్కదారి పట్టించందన్నారు. కొంత పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ పెద్దలకు జీ హుజూర్ అనటంతో 70వేల మంది పోలీసులను తాకట్టు పెట్టినట్లు



అయిందన్నారు. పీఆర్సీ అమలు కాకపోవటం వలన ఒకొక్కరికి రూ. 2లక్షల నుంచి 3లక్షలు నష్టపోయారని అన్నారు.

# కామవరపుకోటలో జోరుగా సభ్యత్వ నమోదు



కామవరపుకోట (చైతన్యరథం) అక్టోబర్ 21: మండలంలో అన్ని పంచాయతీలలో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టామని కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ వెల్లడించారు. ప్రజలు ఉత్సాహంగా సభ్యత్వం తీసుకుంటున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అధోగతి పాలు చేసిందన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, ఏలూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి కొయ్యగోర వెంకటేష్, గంటా గోపి, కారిపోతూ కృష్ణ ,దొడ్డకుల గంగాధర్ రావు, పాకలపాటి రవి, కంచర్ల పుల్లాజి నెక్కలపు కిషోర్, పరస శ్రీను, ఎలిబోయిన శివ, పండు, నిట్ట అంజి తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా సాగుతున్న పాదయాత్ర

● రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్వాగతం పలికిన టీడీపీ నేతలు



రామచంద్రపురం (చైతన్యరథం) అక్టోబర్ 21: ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలగజేసినను మంచి సంకల్పంతో ప్రారంభించిన అమరావతి రైతుల మహాపాదయాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతుందని రామచంద్రపురం నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. మూడు రాజధానుల ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర రామచంద్రపురం నియోజవర్గంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఘన స్వాగతం పలికారు. రైతులకు సహకారంగా నిలిచే ఎడ్ల బండులు, రైతు రథాలు (ట్రాక్టర్లు ) ముందు వరుసలో పెట్టి అమరావతి రైతుల పాదయాత్రను నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రమణ్యం ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర భవిష్యత్తును వెనక్కి నెట్టేస్తున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన మన రాష్ట్రానికి రాజధాని నిర్మాణానికి ఎంతో సహకరించిన రైతుల సహకారాన్ని విస్మరించి మూడు రాజధానుల పేరుతో మన రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా నిరంకుశంగా పరిపాలన సాగిస్తున్నారు. కేవలం చంద్రబాబు నాయుడు మీద అక్కసుతో ఆయన ఏర్పరచినటువంటి రాజధాని కాదని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మూడు రాజధానులు ప్రతిపాదనలు తీసుకొచ్చారు తప్పితే... వారికి రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్టదని సుబ్రహ్మణ్యం విమర్శించారు. ఇటువంటి చర్యలు ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లవలసినటువంటి మన రాష్ట్రాన్ని వెనక్కి నెట్టేస్తున్నాయి. రాష్ట్రానికి కేంద్ర బిందువుగా అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నటువంటి అమరావతినే రాజధానిగా కొనసాగించాలని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, గంటి హరీష్ మాధుర్, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వేగుళ్ళ జోగేశ్వరరావు శాసనమండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, మాజీ శాసనసభ్యులు, బండారు సత్యానందరావు, గొల్లపల్లి సూర్యారావు, అయితాబత్తుల ఆనందరావు, వి.వి.వి.చౌదరి, మెట్ల రమణబాబు, ఆదిరెడ్డి వాసు, ఏ.జె.వి.బుచ్చిమాహేశ్వరరావు, కుడుపూడి సత్తిబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, వేలాదిగా రైతులు టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డ్ భూమి కబ్జాదారుల తాటతీస్తాం



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 21: వక్ఫ్‌బోర్డు భూమి జోలికొస్తే కబ్జాదారుల తాటతీస్తామని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో మైనార్టీ సెల్ కమిటీ, మరియు ముస్లిం సంఘాల నాయకులు రెడ్డిపాలెంలో పెద్ద మసీదుకు సంబంధించినటువంటి వక్ఫ్ భూమిని అధికార బలంతో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నటువంటి రాష్ట్ర నాయకుడి కుమారుడు స్థానిక శాసనసభ్యులు కలిసి కబ్జా చేసేందుకు చేస్తున్న ప్రయత్నిస్తున్నారని అన్నారు. రెడ్డిపాలెంలోని సర్వే నెంబర్ 250 కబ్జా కాపాడిన ప్రదేశానికి చేరుకొని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ గుంటూరు పెద్ద మసీదుకు సంబంధించిన రెడ్డిపాలెంలో 186.57 ఎకరాల భూమి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధుల కబంధహస్తాల్లో దాదాపు 15 ఎకరాల భూమి కబ్జాకు గురైందని ఆ భూమిని వక్ఫ్ బోర్డ్, మైనార్టీ సంక్షేమ శాఖలు సమగ్ర విచారణ జరిపి తిరిగి వక్ఫ్ బోర్డ్ స్వాధీనం చేసుకోవాలన్నారు. కబ్జాదారుల్ని కాపాడుతున్న అధికారులు, మంత్రులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. కబ్జాకు గురైన భూములను కాపాడుకునేందుకు తాము ఎంతటి పోరాడానికైనా సిద్ధంగా ఉన్నానని నసీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిట్టా బత్తిని చిట్టిబాబు, మద్దిరాల మ్యాని, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ జమీర్, జాదా, షేక్ రఫీ, నాయబ్ రసూల్, షేక్ రబ్బాని, ఇలాహి, ఉస్మాన్, ఖాసీం వలి, ఇలియాస్, మహంకాళి నరసింహారావు, గోళ్ళ ప్రభాకర్, ఆనంద్, రాజా, అనిల్, ఆరిఫ్, రెహమాన్, ఖాజా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు నీతిమాలిన చర్య

● సత్యవేడులో జెడి రాజశేఖర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



సత్యవేడు (చైతన్యరథం) అక్టోబర్ 21: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్పుపై సత్యవేడులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జెడి రాజశేఖర్ మద్దతు పలికారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని నాగలాపురం మండల టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రసాద్ రాజు, సీనియర్ నాయకులు పురుషోత్తం నాయుడు, తిరుపతి పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షుడు యచంద్ర నాయుడు, ఎంపీటీసీ ప్రేమాసెల్వకుమర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, తిరుపతి పార్లమెంట్ విశ్వబ్రాహ్మణ సాధికారిత అధ్యక్షుడు షన్ముగా ఆచారి, ఐటీడిపి అధ్యక్షులు కే వెంకటేష్, నాగలాపురం ఒకటవ ఎంపిటిసి అభ్యర్థి నాగరాజ్, బీసీ సెల్ అధ్యక్షులు కుమార్ వెల్, రైతు అధ్యక్షులు సుగ్రీవ రెడ్డి, నందన అధ్యక్షుడు జ్యోతి శెట్టి, సురుటపల్లి అధ్యక్షులు రుద్రయ్య, కరని అధ్యక్షులు దేవానంద రెడ్డి, బి. కే. అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, ఐటిడిపి మండల టౌన్ ఛాంపియన్ మహేష్,కృష్ణాపురం అధ్యక్షులు మహేష్, వెల్లూరు ప్రధాన కార్యదర్శి బాబు, టీ.పి పాలెం అధ్యక్షులు శేఖర్, ఐ టి డి పి ఛాంపియన్ ప్రేమ్ కుమార్, గుణ, మండల మైనారిటీ అధ్యక్షులు శమూల్ల, టీ. పీ. కోట సీనియర్ నాయకులు మనోహర్ గారు, కొట్టకాడు అధ్యక్షులు బాలాజీ, ప్రధాన కార్యదర్శి ఉదయకుమార్, సీనియర్ నాయకులు మనీ,సుబ్రమణి, లక్ష్మణ్ ,సురేష్,బాలాజీ, బాబూ, మరియూ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల పనితీరుపై ముద్దబోయిన ఆగ్రహం



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 21: పట్టణంలో మున్సిపల్ అధికారుల పనితీరు దారుణంగా ఉందని, నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని డ్రైనేజీ పూడికలు తియ్యక వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అధికారుల తీరుకు నిరసనగా తాను నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. మురుగు కూపంగా ఉన్న ఎన్టీఆర్ కాలనీలో పారిశుధ్య మెరుగుదలకు అధికారుల నిర్లక్ష్యం. పాలకవర్గము కనీసం కన్నెత్తి చూడలేదు ఇదేనా ప్రజా సంక్షేమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పాదయాత్రకు చినరాజప్ప, నల్లమిల్లి సంఘీభావం

అనపర్తి (చైతన్యరథం) అక్టోబర్ 21: అమరావతి రైతులు పాదయాత్ర శుక్రవారం 40వ రోజు ఉదయం అనపర్తి నియోజకవర్గం రామవరం గ్రామం నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా మండపేట నియోజకవర్గం లొల్ల, సోమేశ్వరం,మాచవరం, పసలపూడి గ్రామాల మీదుగా రామచంద్రాపురం నియోజకవర్గం చేరుకుంది. రామచంద్రపురం బైపాస్ రోడ్ నుంచి వి.ఎస్.ఎం కాలేజి మీదుగా ఆర్టోన్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర



కొనసాగనుంది. అనంతరం రాత్రికి విజయ ఫంక్షన్ హాల్ నందు బస చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకే మూడు రాజధానులు

- రైతులకు మండపేట టీడీపీ నేతల సంఘీభావం



మండపేట (చైతన్యరథం) అక్టోబర్ 21: అమరావతి రాజధాని పాంత్ర రైతుల పాదయాత్రకు డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గ టీడీపీ సంఘీభావం తెలిపారు. శుక్రవారం మండపేటలో పాదయాత్ర చేపట్టిన రైతులకు స్థానికులు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. రాష్ట్రానికి ఒక్కటే రాజధాని అది కూడా అమరావతేనని, జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా మూడు రాజధానులు అంశాన్ని ప్రజలు విశ్వసించడం లేదని టీడీపీ నేతలు పేర్కొన్నారు. కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకే జగన్‌రెడ్డి ఇలాంటి నిర్ణయాన్ని తీసుకున్నారని, ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకున్న పార్టీలు ఎక్కువ కాలం మనుగడ సాధించవనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్‌రెడ్డి ఆడుతున్న మూడు ముక్కలాటకు తర్వలో ప్రజలే చరమగీతం పాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు డొక్కా జగన్నాథం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ఆర్‌డీ సభ్యుడు నేదునూరి వీర్రాజు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నక్కా సునీల్ రాజు, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కా సత్యనారాయణ, జిల్లా యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పులపర్తి రవికుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అయ్యగారి సూరిబాబు, అయినవిల్లి మండల యస్సీసెల్ అధ్యక్షుడు మోర్త వీరవెంకట సత్యనారాయణ (సత్తిబాబు), కె.ఏనుగుపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బొరుసు సత్యనారాయణ, తోలేటి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరుమార్పుపై రాజంపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన



రాజంపేట (చైతన్యరథం) అక్టోబర్ 22: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ రాజంపేటలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నందలూరు మండలాల కార్యకర్తలు చేపట్టిన ఈ దీక్షకు పలువురు టీడీపీ నేతలు సంఘీభావం తెలిపారు. అభివృద్ధి చేయడం చేతగాక జగన్‌రెడ్డి ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు యూనివర్సిటీకి కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యూనివర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడలో ఓటర్ పరిశీలన

- పాల్గొన్న టీడీపీ నేతలు



గుడివాడ (చైతన్యరథం) అక్టోబర్ 21: గుడివాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం ఏడవ వార్డు కొత్తపేట నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఏడో వార్డు నాయకులు అధ్యక్షతన చేపట్టారు. ఓటర్ మార్పులు, చేర్పులపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తేనెల ఏడుకొండలు, మొమ్ములేటి మంగరాజు, కునుకు మోహన్ మురళి, ఓలేటి రమేష్, లక్ష్మీ వెంకటరత్నం, ఐటిడిపి గుడివాడ నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# హత్యకు గురైన సిద్దన్న కుటుంబాన్ని పరామర్శించిన బీ.వీ

ఎమ్మిగనూరు (చైతన్యరథం) అక్టోబర్ 21: ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన టీడీపీ నాయకుడు కురువ సిద్దన్న కుటుంబాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వరరెడ్డి పరామర్శించారు. గోనెగండ్ల మండలంలోని కున్నూరు గ్రామంలో పర్యటించిన ఆయన కురువ సిద్దన్న స్వగృహానికి వెళ్లి సిద్దన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యుల్ని పరామర్శించిన ఆయన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఊడిపోయిన బస్సు చక్రం

● తప్పిన పెను ప్రమాదం



అమలాపురం (చైతన్యరథం) అక్టోబర్ 21: ఆర్టీసీ బస్సు చక్రం రోడ్డు మధ్యలోనే ఊడిన ఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. మలికిపురం మండలం మలికిపురంలో స్థానిక దుర్గమ్మ ఆలయం మలుపు వద్దకు వచ్చేసరికి ఆర్టీసీ బస్సు చక్రం రోడ్డు మధ్యలోనే ఊడిపోవడంతో బస్సు అక్కడికక్కడే నిలిచిపోయింది. ఉదయం సమయంలో ట్రాఫిక్ పెద్దగా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మచ్చలేని నాయకుడు ఎన్టీఆర్

● హెల్త్ యూనివర్సిటీకు పేరు మార్పు తగదు

● కళ్యాణదుర్గంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 21: ఆంధ్రుల ఆరాధ్య దైవం దేశంలోని మచ్చలేని నాయకుడు ఎన్టీ రామారావు... అలాంటి మహానియుడి పేరును హెల్త్ యూనివర్సిటీకి తొలగించడం సిగ్గుచేటు అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆక్షేపించారు. హెల్త్ యూనివర్సిటీకు ఎన్టీఆర్ పేరు మార్పు పట్ల గతంలో దీక్షలు చేపట్టడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని కేసులు బనాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అనుమతితో శుక్రవారం టీడీపీ శ్రేణులు తిరిగి దీక్షలు ప్రారంభించారు. స్థానిక పాత కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 20 మందికిపైగా టీడీపీ నేతలు రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా... వందలాది మంది పార్టీ అభిమానులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉ



మామహేశ్వర నాయుడుకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ దేశంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరుగాంచిన ఎన్టీఆర్ పేరుపై కొనసాగుతున్న యూనివర్సిటీకి ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేరు మార్చడం తగదని అవసరమైతే మరో యూనివర్సిటీ నెలకొల్పి అందుకు వారి పేరు పెట్టుకోవచ్చని సూచించారు. మొదటి రోజు రిలే నిరాహారదీక్షకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలి



విజయనగరం (చైతన్యరథం) అక్టోబర్ 21: వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణ విషయమై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని టీడీపీ యువనేత కిమిడి నాగార్జున వ్యాఖ్యానించారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వివేకానందరెడ్డి హత్య జరిగి 3 ఏళ్ల 7 నెలలైందని, ఈ కేసు విచారణలో జరిగిన జాప్యానికి, ఇతర అన్ని అవకతవకలన్నీ జగన్‌రెడ్డి పాత్రను ఎత్తిచూపుతున్నాయి. నిందితులను పట్టుకోలేకపోవడం, కేసు విచారణలో రాష్ట్రప్రభుత్వం సీబీఐకి సహకరించకపోవడం, ముద్దాయిలకు ఏపీ పోలీస్ వ్యవస్థ అండగా నిలవడం, సీబీఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్‌ను వెనక్కు తీసుకోవడం వంటి ఘటనలన్నిటి వెనుక జగన్‌రెడ్డి ప్రమేయం స్పష్టమవుతోంది. ఈపరిస్థితుల్లో ఏమాత్రం నైతిక విలువలున్నా జగన్‌రెడ్డి తక్షణమే సీఎం పదవికి రాజీనామా చేయాలని నాగార్జున డిమాండ్ చేశారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టాలి



గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 21: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టాల్సిన బాధ్యత నియోజకవర్గ టీడీపీ శ్రేణులపై ఉందని శాసనమండలి బచ్చుల అర్జునుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామం టీడీపీ ఆధ్వర్యంలో గ్రామ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థాయిలో తెలుగుదేశంపార్టీని బలోపేతం చేయడానికి నాయకులు ముందుకు రావాలని కోరారు. గ్రామాలలో యువత ముందుకు వచ్చి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు. క్లస్టర్, యూనిట్ మరియు బి.ఎల్.ఎ.లు వెంటనే ఓటర్ పరిశీలన కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో తెలుగుయువత, తెలుగురైతు మరియు తెలుగుమహిళ కమిటీలులో అధ్యక్ష కార్యదర్శులను నియమించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, ఏపీ నీట్ సంఘం అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణ ఏపీ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బుజ్జి, తెలుగు యువత కార్యదర్శి గుండెపూడి నితీష్ మరియు మండాది రవీంద్ర, చలసాని శ్రీను, అమృతపల్లి సూర్యనారాయణ, కొండపల్లి వెంకన్న, తుమ్మల దశరథ రామయ్య ,కసుకుర్తి అర్జునరావు ,తుమ్మల వెంకటేశ్వరరావు, కొల్లి వెంకటేశ్వరరావు ,కొల్లి శ్రీను ,కసుకుర్తి సుభాష్ చంద్రబోస్, తలారి ఏసుప్రభు, కసుకుర్తి రంగమని సర్పంచ్తె, అలుగుల ఆనందబాబు, కొలుసు గంగాజలం, కేగిరి, ఎం రాంబాబు ,కొలుసు సూరిబాబు, జాలిపర్తి పూర్ణ వెంకటరావు, మువ్వా సత్యనారాయణ, నిరుసు వెంకటేశ్వ్రరావు, లావు సుబ్బారావు, దోనేవల్లి హరిబాబు, కాట్రుపాపారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన

● బగ్గు రమణమూర్తి ఆగ్రహం



నరసన్నపేట (చైతన్యరథం) అక్టోబర్ 21: రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, మాయ మాటలు చెప్పి అధికారంలోనికి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి తన సొంత బాబాయ్ హత్య కేసులో జగన్‌రెడ్డి కుటుంబ పాత్ర కూడా ఉందని నియోజకవర్గ టీడీపీ నేత బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు. గతంలో ఆనాడు నారావారి రక్త చరిత్రనే ప్రజలకు నమ్మించి నేరాన్ని ఎదుటి వారిపై నట్టే కుట్ర చేసిన జగన్మోహన్ రెడ్డి సాక్షులను సిబిఐ అధికారులను ఏపీలో ఎదురవుతున్న బెదిరింపులు దృశ్య నిష్పక్షణ విచారణ జరిపుట ఈ కేసులో నిజమైన న్యాయం అని అన్నారు. వివేకానంద రెడ్డిని సుమారు 50 కోట్ల రూపాయలు సుపారీ ఇచ్చి హత్య చేయించి ఒక జగన్ నాటకాన్ని తెరలేపి సొంత బాబాయిని చంపి దానిని కూడా రాజకీయంగా వాడుకున్న ఏకైక నాయకులు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రభుత్వంలో ఉండి కూడా వైఎస్ వివేకానందరెడ్డి మరణించి 43 నెలలైనా ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోవడం కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ సహకరించ పోవడం ముద్దాయిలను ఏపీ పోలీసు వ్యవస్థకు అండగా నిలవడం సిబిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్ జగన్‌రెడ్డి వెనక్కి తీసుకోవడం వంటి ఘటనను పూర్తిగా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కేసులో ముద్దాయిలు అప్రూవల్ గా మారిన దస్తగిరి పై కూడా కుట్ర జరుపుతూ రోజుకు తెర లేపుతూ నేరస్తులను చంపే విధంగా తన మనుషులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నేరస్తులకు ప్రాణహానే ఉంది అని పోలీసులు వారిని సహకారం కావాలని కోరినవ్పటికీ పోలీసులు హాస్యాస్పదంగా రాష్ట్రంలో పోలీసే వ్యవస్థ పూర్తిగా జగన్ రెడ్డి కనుసొందులో నడుస్తుందని అన్నారు.

## అభివృద్ధి చేయలేక వివాదాలు సృష్టిస్తున్న జగన్‌రెడ్డి

● బికె పార్థసారథి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



సత్యసాయి జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 21: జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి చేయలేక వివాదాలు సృష్టిస్తుందని పెనుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బికె పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరును తిరిగి మళ్లీ పెట్టేంత వరకు ఉద్యమం కొనసాగుతుందని చెప్పారు. సోమందేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్‌లో శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు బికె పార్థసారథి సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ పేరు మార్చి జగన్‌రెడ్డి చారిత్రీకమైన తప్పు చేసిందని, ప్రాంతాలు, వ్యక్తుల మధ్య చిచ్చుపెట్టడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఎన్టీఆర్‌ను ప్రజలి నుంచి దూరం చేయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకా కేసు పురోగతి లేకపోవడం జగన్‌రెడ్డి చేతగానితనం కాదా? : అప్పలనాయుడు



గజపతినగరం (చైతన్యరథం) అక్టోబర్ 21: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలు కావస్తున్న కేసులో పురోగతి లేకపోవడం ముఖ్యమంత్రి చేతకానితనం కాదా? అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొండవల్లి అప్పలనాయుడు నిలదీశారు. తన బాబాయిని హత్య చేసిన హంతకులతో కుమ్మక్కైన సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేసు విచారణ విషయంలో సిబిఐకి సహకరించకపోవడం, ముద్దాయిలకు ఏపీ పోలీసులు అండగా నిలవడం దారుణమన్నారు. సిబిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్‌ను జగన్మోహన్‌రెడ్డి వెనక్కి తీసుకోవడం వంటి అంశాలు కేసులో జగన్‌రెడ్డి ప్రమేయాన్ని ఎత్తిచూపుతున్నాయన్నారు. వివేక హత్య కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని సిబిఐ కోరిందంటే, ముఖ్యమంత్రికి ఎంతగా భయపడిందో చెప్పాల్సిన పని లేదన్నారు. అటు అప్రూవర్‌గా మారిన దస్తగిరిపై కుట్ర జరుగుతుందని వాపోయారు. అతని కుక్కని చంపడం, గన్మెన్లను మార్చడం, ట్రాక్టర్లను దొంగలించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కేసును నీరుగార్చుతున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలన్నారు.

## జగన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఆటవిక, రాక్షస పరిపాలన రాజ్యమేలుతుంది : దొమ్మలపాటి రమేష్



మదనపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 21: వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంత వరకు నిందితులను పట్టుకోలేకపోవడంలో జగన్‌రెడ్డి రాష్ట్ర పోలీసులు పూర్తిగా విఫలమైయారని, కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి సహకరించకపోవడం, ముద్దాయిలకు ఏపీ పోలీసు వ్యవస్థ అండగా నిలవడం, సిబిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్‌ను జగన్ రెడ్డి వెనక్కు తీసుకోవడం వంటి ఘటనలన్నీ కేసులో జగన్‌రెడ్డి ప్రమేయాలని ఎత్తిచూపుతున్నాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి చేతగానీతనం వల్లే వివేకానందరెడ్డి హత్య చేసిన దోషులు స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారని అన్నారు. అధికారంలోకి ఉండి కూడా నిందితులను శిక్షించలేని కారణంగా జగన్‌రెడ్డి తన పదవీకి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## వివేకా కేసులో నిందుతులను కాపాడుతున్న జగన్‌రెడ్డి

● జయమంగళ వెంకటరమణ మండిపాటు



కైకలూరు (చైతన్యరథం) అక్టోబర్ 21:రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి తన బాబాయ్ వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందుతులను శిక్షించకుండా వారితో కుమ్మక్కై దోషుల్ని కాపాడుతున్నారని మాజీ శాసనసభ్యులు కైకలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ మండిపడ్డారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అన్న వస్తున్నాడు మంచి రోజులు వస్తున్నాయని, చెప్పిన జగన్‌రెడ్డి సొంత బాబాయ్ కూతురు అన్నా నా తండ్రిని చంపినవారికి శిక్ష పడేలా చేయమంటే వాల్లతోనే కుమ్మక్కై సొంత చెల్లిని ఎడిపిస్తున్న సైకో ముఖ్యమంత్రిని ఏమనాలో కూడా తెలియటం లేదన్నారు. ఇకనైనా ప్రజలు ఈ దౌర్భాగ్య ముఖ్యమంత్రికి తగిన బుద్ధిచెప్పాలన్నారు. సొంత బాబాయ్‌ని చంపించిన ఈ జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ఏం అభివృద్ధి చేస్తాడని నిలదీశారు. వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇప్పటి వరకు నిందుతులను పట్టుకోలేకపోవటం పోలీసులే హంతకులకు అండగా నిలవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా ప్రతిపక్ష నేతలపై దాడులు, ఆడవారిపై అత్యాచారాలు వీటిని అరికట్టలేని ఈ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు, సీబీఐకు సిగ్గుచేటు అనిపించే మరిఒక విషయం ఏంటంటే మన వారి నమ్మకం లేక వీరి వల్ల కాదని వేరొక రాష్ట్ర అధికారులకు కేసు మళ్లించటం అని వ్యాఖ్యానించారు. ఈ వైసీపీ ప్రభుత్వ అండ చూసుకుని పోలీసులు, సీబీఐ అధికారులు చులకన అయ్యిపోతున్నారు. ప్రజలను రక్షించ వలసినవారే రాక్షసులకు రక్షణ కల్పిస్తున్నారు. అన్యాయంగా ఈ సైకో ముఖ్యమంత్రి చేష్టలకు పోలీసులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

## జగన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలంచే అర్హత లేదు




గూడూరు (చైతన్యరథం) అక్టోబర్ 21: వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైన నిందితులను పట్టుకోలేకపోవడం, కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి సహకరించపోవడం ఏమాత్రం నైతిక అవుతుందో చెప్పాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాశం సునీల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి ఉండి కూడా దోషుల్ని పట్టుకోలేకపోవడం జగన్‌రెడ్డి చేతగానీతనం కాదా? అని ప్రశ్నించారు. హత్య జరిగినపుడు పార్లమెంట్ సభ్యులు విజయసాయి రెడ్డి మొదటగా వచ్చి వారు గుండె పోటుతో మరణించారు అని ప్రకటించారు. అనంతరం పోలిస్ వారు వచ్చి అది హత్య అని తేల్చారు. గతంలో వాళ్ళ పత్రికలలో నారావారి రక్త చరిత్ర అని పెద్ద పెద్ద హెడ్డింగులతో పేపర్లో వేయించారు. మరి మీ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి ఇన్ని సంవత్సరాలు అవుతున్న తేల్చలేక పోతున్నారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీతారెడ్డికి తన తండ్రి హత్యపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. హత్య కేసులోని సాక్షులకు, సీబీఐ అధికారులకు ఏపీలో ఎదురవుతున్న బెదిరింపుల దృష్ట్యా నిష్పాక్షిక విచారణ, దర్యాప్తు జరుగుతుందని అనిపించడం లేదు. అందుచేత కేసు వేరే రాష్ట్రాలకు మార్చాలనుకుంటున్నాం అని ప్రకటించింది. రూ.50 కోట్ల సుపారి ఇచ్చి ఈ హత్య చేయించారు. ఆనాడు అవినాష్‌రెడ్డికి అంత స్తోమత లేదు, సుఫారి సూత్రదారులను కప్పి పెట్టుకోడానికి హంతకులతో కుమ్మక్కు అయ్యారు. ఈ హత్య వెనుక ఎవరి హస్తం ఉంది అనేది రాష్ట్ర ప్రజలకందరికి తెలుసు అని అన్నారు. ఏ మాత్రం నైతిక విలువలున్న వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, రవీంద్ర రెడ్డి, పార్లమెంట్ క్రిస్టియన్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, పార్లమెంట్ బీసీ సభ్యులు పిల్లెల శ్రీనివాసులు, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఎమ్‌డీ అబ్దుల్‌రహీమ్,పట్టణ కోశాధికారి చంద్రమౌళి పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదు



● కొల్లు రవీంద్ర ఆగ్రహం

మచిలీపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 21: జగన్‌కు ఒక్కక్షణం కూడా ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని, బాబాయి హత్య కేసులో సొంత చెల్లి, సీబీఐ, కోర్టులు కూడా జగన్‌వైపు వేలెత్తి చూపిస్తుంటే ఇంకా ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక అర్హత ఎక్కడిదని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నపైన నమ్మకం లేదని చెల్లి తన తండ్రి కేసు వేరే రాష్ట్రానికి బదిలీ కోరడం జగన్‌రెడ్డికి కోరుతున్నారు ఇంకా సామాన్యులకు ఏవిధంగా ఈ ముఖ్యమంత్రిపై నమ్మకం కలుగుతుంది. రాష్ట్రములో వైసీపీ పెద్దఎత్తున భూ దోపిడీకి పాల్పడింది. జె టాక్స్ కోసం నిషేధిత భూముల జాబితా తారుమారు చేస్తున్నారు. కృష్ణ జిల్లాలో 70 వేల ఎకరాల భూమి నిషేధిత జాబితాలో ఉంటే కేవలం 15 వేల ఎకరాలు మాత్రమే జాబితా నుండి తొలిగిస్తే మిగిలిన భూమి పరిస్తితి ఏంటి. రాష్ట్రంలో ఇలా 24 లక్షల భూమి నిషేధిత జాబితాలో పెట్టినట్లు తెలుస్తుంది. ప్రజలను భయపెట్టి తరువాత వైసీపీ నేతలతో సెట్టిలేమెంట్లు చేస్తున్నారు. వైసీపీ నేతల మాట వినకపోతే వారి భూమి 22ఏ లోకి చేరిపోతుంది. ఇది వైసీపీ చేస్తున్న నయా దోపిడీ. విశాఖలో దాస్పళ్ల భూములన్నీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో దోపిడీకి గురైయాయి. 40 ఏళ్లుగా కోనని కూతురు ఆస్తులు మూడు సంవత్సరాలులో ఎలా పెరిగిపోయాయో సమాధానం చెప్పాలి. అకాల వర్షంతో రాష్ట్రంలో పంటలన్ని నష్టపోయి రైతులు రోడ్డున పడితే కనీసం వారిగురించి ఒక్క మాటకుడా మాట్లాడని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిస్తే మీకు ఎందుకు ప్యాంట్లు తడుస్తున్నాయి. విలువలు గురించి మాట్లాడే జగన్ చంద్రబాబుని మంత్రులు అందరూ అసెంబ్లీలో బూతులు తిడితే నవ్వుతూ వున్నప్పుడు విలువలు గుర్తు రాలేదా అని ప్రశ్నిస్తున్నా. మీ అవినీతిని అంతమొందించి, మీ పాలనను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# వివేకా హంతకుల్ని పట్టుకోలేని దద్దమ్మ జగన్‌రెడ్డి



విశాఖ (చైతన్యరథం) అక్టోబర్ 21: వైయస్ వివేకానంద హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాత్ర లేకపోతే దోషుల్ని ఎందుకు శిక్షించలేదో చెప్పాలని గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి చేతగానీతనం వల్లే వివేకా హంతకులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, ఏమాత్రం నైతికత ఉన్నా జగన్‌రెడ్డి వెంటనే తన పదవీకి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిబిఐ సుప్రీంకోర్టు వేసిన ఛార్జీషీట్లో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి రూ.50 కోట్ల సుఫారీ ఇచ్చి తన అనుచరుడైన దేవిరెడ్డి శంకర్‌రెడ్డితో అతి దారుణంగా చంపించడం నిజం కాదా? అని ప్రశ్నించారు. వివేకానందరెడ్డి హత్య జరిగి నాలుగు సంవత్సరాలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వము దర్యాప్తు సంస్థలకు సహకరించకుండా ముఖ్యమంత్రి నిందితులను కాపాడటం అత్యంత దౌర్భాగ్యమన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం సొంత చిన్నాన్ని కడప ఎంపీ అవినాష్‌రెడ్డితో కలిసి హత్య చేయించిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తప్పు పట్టక ముందే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి 87 కార్పొరేటర్ బొండా జగన్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 76 కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు. 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 79వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లులో ఆర్‌టీఎస్ ట్రైనింగ్ కార్యక్రమం



గుంతకల్లు (చైతన్యరథం) అక్టోబర్ 21: గుంతకల్లు పట్టణంలోని పరిటాల కళ్యాణ శ్రీరాములు మండపం నందు ఆర్‌టీఎస్ ట్రైనింగ్ కార్యక్రమం గుంతకల్లు మాజీ శాసన సభ్యులు, ఇన్‌చార్జ్ ఆర్. జితేంద్ర గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ శ్రీధర్ చౌదరి, బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్ కుమార్ గౌడ్, ఆర్‌టీఎస్ ట్రైనర్ ముస్తఫా, ఐటీడీపి పార్లమెంట్ అధ్యక్షులు పులికొండ యాదవ్, గుంతకల్లు, గుత్తి, పామిడి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలన ఇంకెన్నాళ్లో కొనసాగదు

● కోడెల శివరామ్ ధ్వజం



సత్తెనపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 21: అధికారం ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదని ప్రజలు నాయకులపై పెట్టుకునే నమ్మకమే ఎప్పటికైనా శాశ్వతమని ఆ ప్రజలే ఎప్పటికైనా నిజమైన పాలకులని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత కోడెల శివరాం పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సత్తెనపల్లి పట్టణంలో తాపీమేస్త్రి పనిచేస్తున్న శ్రీనివాసరావు ఇల్లును అకారణంగా అక్రమంగా మున్సిపల్ అధికారులు కూల్చివేయడానీ యువనేత కోడెల శివరాం ఖండించారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న యువ నేత కోడెల శివరాం శుక్రవారం బాధితులు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా యువ నేత డాక్టర్ కోడెల శివరాం విలేకర్లతో మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ప్రస్తుతం వైసిపి అరాచక ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మంత్రి అంబటి రాంబాబు ఆదేశాలతో, ఆయన అండదండలతో అరాచకాలు సృష్టిస్తున్న స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీనివాసరావు ఇంటిని దౌర్జన్యంగా కూల్చి వేసేలా ప్రేరేపించడం వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమన్నారు. సరైన అనుమతి పత్రాలు లేకుండా కట్టడాలు కొనసాగిస్తే మున్సిపల్ అధికారులు వారికి నోటీసులు జారీ చేయాలని కానీ కేవలం సత్తెనపల్లి పట్టణంలో మాత్రం నాయకులకి అధికారులకు ముడుపులు ఇవ్వలేదని, నాయకులకు నచ్చలేదని కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ విధంగా పేదవారిని రోడ్డున పడవేయడం హేయమైన చర్య అని దీనిపై తప్పనిసరిగా న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని యువనేత కోడెల శివరాం స్పష్టం చేశారు. అనంతరం బాధితులను పరామర్శించి తెలుగుదేశంపార్టీ వారికి అండగా నిలబడి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు మాజీమంత్రి గొల్లపల్లి మద్దతు



మండపేట (చైతన్యరథం) అక్టోబర్ 21: అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర, మండపేట నియోజకవర్గం పసలపూడి మీదుగా సాగుతుండగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు రైతులకు సంఘీభావం తెలిపారు. పసలపూడి వెళ్లి ఆయన పాదయాత్రలో పాల్గొని రైతులకు మద్దతు తెలియజేశారు. పోలీసులు రైతుల పట్ల ప్రవర్తించిన తీరును మాజీమంత్రి గొల్లపల్లి తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో వేగుళ్ల జోగేశ్వరావు, బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, గుద్దటి చిట్టబ్బాయ్, పితాని సూరిబాబు, చిట్టూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు జగన్‌రెడ్డికి సిగ్గు అనిపించడం లేదా?



కడప (చైతన్యరథం) అక్టోబర్ 21: వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ కావాలనే రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చుతోందని, కాబట్టే ఈ కేసును ఇతర రాష్ట్రాలకు ఇవ్వాలని సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోవడం జగన్‌రెడ్డికి సిగ్గు అనిపించడం లేదా? అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వి.ఎన్. అమీర్‌బాబు ప్రశ్నించారు. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరిప్రసాద్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. తన అన్న పాలనపై సొంత చెల్లికే నమ్మకం లేకపోతే ఇక రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం ఉంటుందన్నారు. ఏపీలో న్యాయం జరగకపోవడం వల్లే కేసును ఇతర రాష్ట్రాలకు అప్పగించారంటే రాష్ట్రంలో ఏవిధమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. వివేకా హత్య జరిగి నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటికి దోషుల్ని శిక్షించడంలో జగన్‌రెడ్డి విఫలమైయ్యారని, వెంటనే తన పదవీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన పలువురు

● సాదరంగా స్వాగతించిన జ్యోతుల నెహ్రూ



(కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 21) : గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన వైసీపీ నుంచి పలువురు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి నెహ్రూ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని దానికి నిదర్శనమే తెలుగుదేశం పార్టీలోకి చేరికలన్నారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్రకు ప్రజల నుంచి పెద్దఎత్తున ఆదరణ లభిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీలోకి ఎంతోమంది చేరబోతున్నారని, 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, గ్రామ టిడిపి నాయకులు కురుకూరి వీర వెంకటచౌదరి, నక్క కృష్ణ, తంగేళ్ల అప్పారావు, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పు జగన్‌కు చెంపపెట్టు

● వివేకా హత్యలో జగన్‌రెడ్డి పాత్ర బట్టబయలు : గన్ని వీరాంజనేయులు



ఏలూరు (చైతన్యరథం) అక్టోబర్ 21: వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య కేసులోని సాక్షులకు, సీబీఐ అధికారులకు ఏపీలో ఎదురవుతున్న బెదిరింపుల దృష్ట్యా నిష్పాక్షిక విచారణ, దర్యాప్తు జరుగుతుందని అనిపించడం లేదని, అందుచేత కేసు వేరే రాష్ట్రాలకు మార్చాలనుకుంటున్నామని సుప్రీం కోర్టు అభిప్రాయపడటం సిగ్గు లేదా? అని ఏలూరు టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ప్రశ్నించారు. వివేకానందరెడ్డి హత్యలో జగన్‌రెడ్డి కుటుంబం పాత్ర బట్టబయలైందన్నారు. ఆనాడు నారావారి రక్త చరిత్ర అని తన నేరాన్ని ఎదుటి వారిపై నెట్టే కుట్ర చేసిన జగన్‌రెడ్డి అండ్ కోకు సుప్రీం తీర్పు జగన్‌కు చెంపపెట్టు లాంటిదన్నారు. బాబాయ్ హంతకులతో కుమ్మక్కైన సీఎం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శిరిబత్తిన వీర వెంకట సత్యన్నరాయణ, ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి దూసనపూడి పుల్లయ్య నాయుడు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ బి.సి సెల్ కార్యదర్శి కరణం పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలపై కక్షగట్టిన వైకాపా

● జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 21: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కూడా జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చిన జగన్ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై కక్షగట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ విమర్శించారు. శుక్రవారం ఉదయం 13వ డివిజన్ పాత చెక్ పోస్ట్ వద్ద కృష్ణానగర్ వద్ద ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గద్దె రామమోహన్ ఆదేశాలతో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గద్దె అనురాధ ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వల్లభనేని స్వరూప పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం అని కోరిన జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపించారని, ఎవరైతే జగన్‌కు ఓటు వేసి గెలిపించారో ఆయా వర్గాల వారే జగన్ ప్రభుత్వంలో అధికంగా నష్టపోతున్నారన్నారు. పేదల కోసం, పనులపై నగరాలకు వచ్చే కార్మికుల కోసం చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే మూసివేసి వారికి తీరని అన్యాయం చేశారన్నారు. అదే విధంగా ప్రజావేదిక కూల్చివేసి విధ్వంసకాండకు శ్రీకారం చుట్టారన్నారు. రకరకాల పన్నులు, ఆకాశాన్నంటే ధరలతో ప్రజల జీవనం దుర్భరం చేశారని దుయ్యబట్టారు. యువతకు ఉద్యోగాలు లేక పెడదారి పడుతుండడం మరింత విచారకరమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అమరావతిలోనే ఇల్లు కట్టుకుంటున్నానని, అమరావతిలో వాషింగ్టన్ లాంటి నగరాన్ని నిర్మిస్తానని ప్రాంతాల మధ్య విభేదాలు లేకుండా రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని, దానికి 30 వేల ఎకరాలు అవసరం అని చెప్పారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ గతంలో పలికిన చిలుకపలుకులను మరిచి, రాబందువల్లే మూడు రాజధానుల పేరిట ప్రాంతాల మధ్య చిచ్చులుపెడుతున్నారన్నారు. ఎక్కడో సౌతాఫ్రికాలో విఫలమైన మూడు రాజధానుల ప్రక్రియను రాష్ట్ర ప్రజలపై బలవంతంగా రుద్ది భూములిచ్చిన రైతులపై కక్ష తీర్చుకుంటున్నారన్నారు. ఉత్తరాంధ్రాలో అమరావతి రైతులకు మంచి స్పందన వస్తుంటే దాన్ని ఓర్చుకోలేక వైకాపా మంత్రులు రకరకాలు రెచ్చగొట్టే విధంగా వ్యాక్యలు చేస్తూ ప్రాంతీయ సెంటిమెంట్ను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు గద్దె ప్రసాద్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, పేరేపి ఈశ్వర్, కుమ్మరి సాంబశివరావు, కొర్రపాటి శ్రీను, నూతి శ్రీను, పఠాన్ హయాతా ఖాన్, వేములపల్లి శ్రీను, షేక్. నాగూర్, బావిరాజు నాని తదితరులు ఉన్నారు.


అమరావతి రైతులు,
మహిళలపై కొనసాగుతున్న
జగన్ రెడ్డి పైశాచికత్వం..
కన్నీరు పెట్టుకుంటూ పోలీసులను వేడుకుంటున్న రైతులు
ABN
BREAKING NEWS
అమరావతి రైతుల మహా పాదయాత్రలో ఉద్రిక్తత
తోపులాటలో సొమ్మసిల్లి పడిపోయిన మహిళా రైతు
అంక్షల పేరుతో అడ్డుకుని, మహిళా రైతుల
రక్తం కళ్ళచూసిన జగన్ రెడ్డి..
ఎందుకింత కక్ష
జగన్ రెడ్డి?